

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 25 జూన్ 2025 పేజీలు 8




# కళ్ళు మూసుకున్నాం.. కానిచ్చేయండి..?

- వనపర్తి విద్యాశాఖలో నిబంధనలకు తూట్లు...!
- విద్యాలయానికి అనుమతులు... అకాడమీ పేరుతో నవోదయ, గురుకులల కోచింగ్ సెంటర్ నిర్వహణ
- తమ పిల్లలకు నవోదయ. గురుకులాల సీట్ల కోసం వెంపర్లాడే గ్రామీణ పేద విద్యార్థుల తల్లిదండ్రుల అమాయకత్వమే ఆసరా.. ఏదేచ్ఛగా హాస్టల్ నిర్వహణ
- హాస్టల్‌లో బాత్రూములు మరుగుదొడ్లు అంతంతే.. కనీస సౌకర్యాలు కరువు, రేకుల షెడ్డులోనే బోధన..!

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో విద్యాశాఖ అధికారులు కళ్ళు మూసుకున్నట్లు ఉన్నారు..? విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల కొంతమంది కోచింగ్ సెంటర్ల నిర్వాహకులకు కాసుల వర్షం కురిపిస్తుంది. ప్రతి ఏడాది వనపర్తి జిల్లాలో ప్రైవేటు పాఠశాలలో ఏదో ఒకచోట ప్రమాదం సంభవించి విద్యార్థుల ప్రాణాలు పోతున్న విద్య శాఖ అధికారులు నిర్లక్ష్యం వీడటం లేదు అని విమర్శలు వెల్లి వెతుతున్నాయి. వనపర్తి పట్టణం నడిబొడ్డున పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో ఒక కోచింగ్ సెంటర్ వెలిసింది. అక్కడ కోచింగ్ సెంటర్ ఏర్పాటుచేసి కొన్ని సంవత్సరాలు అవుతున్న విద్యాశాఖ అధికారులు ఆ కోచింగ్ సెంటర్ లో ఏమి జరుగుతుంది. ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు ఏంటి వాస్తవంగా అక్కడ ఏం జరుగుతుంది. అన్న పాపాన పోలేదు. విద్యాలయం పేరుతో ప్రభుత్వ అనుమతి తీసుకొని అకాడమీ పేరుతో మిగతా 2లో

# నారాయణపేట బంద్ విజయవంతం

- మూత బడిన వ్యాపార, విద్యా సంస్థలు
- ఆగిన ఆర్టీసి బస్సు చక్రం
- బంద్‌కు అన్ని వర్గాల మద్దతు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో కనీస వైద్య సదుపాయాలు, అత్యవసర వైద్యము తక్షణమే అందుబా టులోకి తేవాలని డిమాండ్‌తో మంగళవారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నారాయణపేట పట్టణ బంద్ దిగ్విజయ వంతం అయిం ది. బంద్ కు అన్ని వర్గాల ప్రజలు స్వచ్ఛందంగా మద్దతు పలుకడంతో బంద్ విజయవతమైంది. బంద్ సందర్భంగా పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు,విద్యాలయాలు మూత పడ్డాయి. అలాగే డిపో నుంచి ఒక్క బస్సును బయటికి వదల కుండా బిజెపి కార్యకర్తలు ఉదయం 6 గంటలకే డిపో ముందు బైఠాయించడంతో ఆర్టీసి బస్సులు కదలలేదు. దాంతో ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ, జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్ మాట్లాడుతూ బంద్‌కు సహకరించి విజయవంతం చేసిన అన్ని వర్గాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. బంద్‌కు వచ్చిన స్పందనను చూసి అయినా పాలకులు, అధికారులు కళ్ళు తెరిచి వెంటనే జిల్లా కేంద్రంలో అత్యవరసర వైద్యం, ఓ పి కేంద్రం ఏర్పాటు చేసి తక్షణమే వైద్యం అందించాలని డిమాండ్ జిల్లా కేంద్రంలో వైద్యం అందించే వరకు ప్రజల మద్దతుతో ఆందోళన కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

# ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద ప్రవాహం

- 7 గ్రేట్ ఎత్తి దిగువకు 64,436 క్యూసెక్కుల నీరు విడుదల



**ధరూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతుంది. ఎగువ కురుస్తున్న వర్షాలకు వరద ప్రవాహం కొన్ని రోజులుగా కొనసాగు తుంది. ప్రాజెక్టులోకి 46 వేల క్యూసెక్కుల నీరు వస్తుందని మంగళవారం సాయంత్రం ప్రాజెక్టు అధికారులు తెలిపారు. క్రస్ట్ గేట్ల ద్వారా 27,419 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి కోసం 33,931 క్యూసెక్కుల నీరు మరియు బీమా లెఫ్ట్ 650 క్యూసెక్కుల నీరు కోయిల్ సాగర్ లిఫ్ట్ కి 315 క్యూసెక్కుల నీరు ఎడమ కాలువ ద్వారా 920 క్యూసెక్కుల నీరు కుడి కాలువ ద్వారా మిగతా 2లో

# ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల కలెక్టర్ సమీక్ష

- వైద్యుల హాజరు, రికార్డుల పరిశీలన - ఆపరేషన్ థియేటర్ల మరమ్మతులకు తక్షణ నిధులు
- వైద్య సేవలపై కలెక్టర్ దృష్టి



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో అందుతున్న ఆహారం, మందులపై స్వయంగా తనిఖీ, జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,వైద్యులు, సిబ్బంది సమయానికి వస్తున్నారా.. లేదా అని ఆరా తీశా రు. ఆసుపత్రిలోని ఐసీయూ, ఇన్‌పేషెంట్, ఔట్‌పే షెంట్ గదులను పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారి ఆరో గ్య స్థితులను తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని వార్డులో వివి ధ రకాల రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసు కున్నారు. ఇతర వ్యాధిగ్రస్తులకు మహిళలు, శిశువులకు అందించే చికిత్సలపై కూడా ఆరా తీశారు. జనరల్ వార్డ్, ఎక్స్‌రే రూమ్, ప్రయోగశాలను పరిశీలిం చారు. ప్రతిరోజు ఎన్ని నమూనాలను సేక రించి రిజిస్టర్ లలో నమో దు చేస్తున్నారో కలెక్టర్ స్వయంగా పరిశీ లించారు. అక్కడ నుండి ఫార్మసీ కేంద్రాన్ని పరిశీలించి పేషెంట్లకు ఇస్తున్న మందులను పరిశీలిం చారు. మందుల స్టాక్ వివరాలను రిజిస్టర్ ను పరిశీలిం చారు. ఎన్ని రకాల వ్యాక్సిన్ అందుబాటులో ఉన్నాయో కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ వివరాలను సేకరించారు. డయాలసిస్ యూనిట్‌ను పరిశీ లించి రోజుకు ఎంతమంది పేషెంట్లకు డయాలసిస్ చేస్తున్నారో సూపరింటెండెంట్ డాక్టర్ రఘును అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వా సుపత్రిలోని ఆపరేషన్ థియేటర్లను వినియో గంలోకి తీసుకురావడానికి కావలసిన మరమత్తులకు కావలసిన నిధులను తక్షణమే మంజూరు చేస్తామని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి మూడు ఆపరేషన్ మిగతా 2లో

సూర్య
www.suryaa.com
బుధవారం
25 జూన్ 2025

## కళ్ళు మూసుకున్నాం... కాని చెయ్యండి..?

(మొదటి పేజీ తరువాయి)

కోచింగ్ సెంటర్ మరియు హాస్టల్ ను నిర్వహిస్తున్నారు .నిబంధనల ప్రకారం ఎక్కడ కూడా ప్రైవేటు విద్యాసంస్థల్లో హాస్టల్ నిర్వాహనకు అనుమతులు లేవు. కానీ ఇక్కడ మాత్రం 100 నుండి 200 మంది విద్యార్థులతో యదేచ్ఛగా హాస్టల్ ను నిర్వహిస్తున్నారు. ఈ హాస్టల్లో విద్యార్థులకు ఎలాంటి మౌలిక సౌకర్యాలు లేకపోవడం విశేషం సరిపోయినన్ని మరుగుదొడ్లు బాత్రూంలో లేకపోవడం వల్ల పాలిటెక్నిక్ గోడ వెంబడి విద్యార్థులు మూత్ర విసర్జన చేయడంవల్ల పాలిటెక్నిక్ కళాశాలకు వాకింగ్‌కు వచ్చే మార్నింగ్ వాకర్స్ దుర్వాసన భరించలేకపోతున్నారు. సరిపోయినని బాత్రూంలో లేకపోవడం వల్ల ఒకేసారి ఐదు నుండి పదిమంది విద్యార్థులను నిల్చోబెట్టి వాటర్ పైపుతో నీళ్లు పిల్లలకు పట్టడంతో విద్యార్థులు స్నానాలు చేసే పరిస్థితి ఉంది.. గ్రామీణ ప్రాంతాల్లో పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు నవోదయ గురుకులల సీట్లు తెచ్చుకోవాలన్న కోరికతో ఇక్కడ చేర్పిస్తే విద్యార్థులకు కనీస సౌకర్యాలు లేకపోవడం నిబంధనలకు విరుద్ధంగా హాస్టల్ నిర్వహించడం విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణగా చెప్పవచ్చు.. ఇక విద్యాబోధన విషయానికి వస్తే రేకుల షెడ్డులో విద్య బోధన చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే జరగాల్సిన నష్టం జరిగాక చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లుగా హడావిడి చేసే అధికారులు ముందు జాగ్రత్త ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అర్థం అవడం లేదు.. పాఠశాలను సందర్శించా.. వివరాలు తెప్పించుకుంటున్న ఎంఈఓ మద్దిలేటి..వనపర్తి పట్టణం పాత వ్యవసాయ మార్కెట్ యార్డ్ సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా కోచింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నట్లు వచ్చిన సమాచారంపై మంగళవారం మధ్యాహ్నం కోచింగ్ సెంటర్‌ను సందర్శించా.. పాఠశాలకు ఏ అనుమతులు ఉన్నాయో పరిశీలించి నిబంధనలను విరుద్ధంగా ఉంటే చర్యలు తీసుకుంటామని వనపర్తి ఎంఈఓ మద్దిలేటి తెలిపారు.

## కొనసాగుతున్న వరద ప్రవాహం

(మొదటి పేజీ తరువాయి)

306 క్యూసెక్కుల నీరు ఆర్డీఎస్ కెనాల్ 130 క్యూసెక్కుల నీరు సమాంతర కాలువ ద్వారా 850 క్యూసెక్కుల నీరు బీమా లిఫ్టు 2 కెనాల్ ద్వారా 750 క్యూసెక్కుల నీరు ఆవిరి రూపంలో 45 క్యూసెక్కుల నీరు మొత్తం 64,436 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి 9.657 టీఎంసీలు కాగా 7.571 టీఎంసీలు నీటి నిల్వ ఉన్నట్టు ప్రాజెక్ట్ అధికారులు తెలిపారు.

## మహబూబ్‌నగర్ మున్సిపల్ కమీషనర్‌గా ప్రవీన్ కుమార్ రెడ్డి



**మహబూబ్ నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ మున్సిపల్ కమీషనర్‌గా ప్రవీన్ కుమార్ రెడ్డి మంగళవారం పదవీ బాద్యతలు చేపట్టారు. హైద్రాబాద్‌లోని జవహార్ నగర్ కార్పోరేషన్‌లో కమీషనర్ గా పనిచేస్తున్నా ఆయన ఇక్కడికి కమీషనర్‌గా వచ్చారు. పాలమూరు కమీషనర్‌గా పనిచేస్తున్న మహేశ్వర్ రెడ్డిని హైద్రాబాద్ డైరక్టర్ ఆఫ్ మున్సిపాల్ కారాలయంలో రిపోర్ట్ చేయాలని బదిలీ చేశారు.

## ప్రభుత్వాసుపత్రిలో మౌలిక వసతుల కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

థియేటర్లను వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆసుపత్రిలో కావలసిన అన్ని మౌలిక వసతులను కల్పిస్తామని, ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు కలెక్టర్ సూచించారు. ఈ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. బ్లడ్ బ్యాంక్ సేవలపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. బ్లడ్ బ్యాంక్ అవసరమైన సదుపాయాలను కల్పించేందుకు నిధులను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి రోగులకు అందించే ఆహారం సరఫరా చేసే క్యాంటీన్ ఏర్పాటు స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు.ఆసుపత్రిలో రూములు తిరుగుతూ అక్కడ చికిత్స పొందుతున్న రోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆసుపత్రిలో పలు రికార్డులను పరిశీలించి, వైద్య అధికారులకు కలెక్టర్ బాదావత్ సంతోష్ పలు సూచనలు చేశారు.ఆసుపత్రిలో రోగుల కోసం ఏర్పాటు చేసిన మరుగుదొడ్ల సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రిలో మెరువైన సేవలకు వైద్యులతో ఒక ప్రత్యేక సమావేశాన్ని త్వరలోనే నిర్వహించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రఘు, ఇతర వైద్యులు తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన






**పాలమూరు మేజర్‌న్యూస్:** యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహన కల్పిస్తున్నామని ఎస్పీ.డి. జానకి అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మహబూబ్‌నగర్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానం లో విద్యార్థులకు ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక సిబ్బంది కలిసి "మాదకద్రవ్యాలను దూరంగా ఉంచి, సమాజాన్ని రక్షిద్దాం" అనే నినాదంతో ప్రతిజ్ఞా చేశారు. అనంతరం మాదకద్రవ్యాల నివారణపై రూపొందించిన వివిధ పోస్టర్లను ఆవిష్కరించారు. అయితే అవగాహన మాత్రమే కాదు, మాదకద్రవ్యాల సరఫరా చేసే వ్యక్తులపై జిల్లా పోలీసు శాఖ తీవ్రంగా చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే పలు కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసి న్యాయ ప్రక్రియకు లోబరిచినట్లు తెలిపారు. అవగాహన కార్యక్రమంలో డిస్టిక్ వెల్ఫేర్ అధికారి జరీనా బేగం, డి.ఎస్.పి రమణా రెడ్డి,గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ కౌసర్ జహర్, టూ టౌన్ ఇన్స్పెక్టర్ ఇజాజ్‌ఉద్దీన్, బాయ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ భగవంత చారి, వొకేషనల్ కాలేజ్ ప్రిన్సిపల్ నర్సిములు, ఐ టీ కోర్ టీం ఎస్ ఐ రవి, ఇతర పోలీసు సిబ్బంది, సురక్ష పోలీస్ కళాబృందం సభ్యులు పాల్గొన్నారు.

# నిర్విరామంగా గడప గడపకు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహిస్తున్న పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు



**పెద్దమందడి మేజర్‌న్యూస్ :** పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు మంగళవారం రోజుమోజెర్ల, మద్దిగట్ల గ్రామాలలో నిర్విరామంగా గడప గడపకు అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు పెద్దమందడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా అడ్మిషన్లు తీసుకోవడం జరిగింది మంగళవారం రోజు %జ జు జ% 1 విద్యార్థి %ఎ జు జ% (5) ఐదుగురు విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది మంగళవారం రోజు ఆరుగురు విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగింది మొత్తం కళాశాలలో 78 అడ్మిషన్స్ తీసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి అర్థశాస్త్ర అధ్యాపకులు చెన్నకేశవులు భౌతిక శాస్త్ర అధ్యాపకులు నరసింహస్వామి ఆంగ్ల అధ్యాపకులు సురేష్ చరిత్ర అధ్యాపకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకే ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌కవాతు



**అమరచింత, మేజర్‌న్యూస్:** శాంతిభద్రతలను కాపాడేందుకు గాను మంగళవారం అమరచింత మండల కేంద్రంలో సీఐ. శివకుమార్, ఎస్సై బి. సురేష్ ఆధ్వర్యంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతును నిర్వహించారు. పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం చౌరస్తా మీదుగా తహసిల్దార్ కార్యాలయం, పురవీధుల గుండా ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కవాతు నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తూ పోలీసులు కవాతు ర్యాలీని నిర్వహించారు. శాంతి భద్రతను దృష్ట్యా, ప్రజలకు పోలీసులు భరోసా కల్పిస్తూ కవాతు ద్వారా అవగాహన కల్పించారు. ప్రజలందరూ ఎలాంటి ఆందోళనలకు గురి కాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవించేటట్లు ఉండాలని సిఐ శివకుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ అధికారులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు లేని విద్యార్థులకు కేజీబీవీలో చేర్చుకోవాలి

**- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాఘవ**




**అమరచింత, మేజర్ న్యూస్:** తల్లిదండ్రులు లేని విద్యార్థులకు కేజీబీవీ లో అడ్మిషన్లు ఇవ్వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కే. రాఘవ డిమాండ్ చేశారు. మంగళవారం అమరచింత మండల పరిధిలో ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు లేని విద్యార్థులకు అడ్మిషన్లు లేవని ఆ పాఠశాల ఎస్ఓ చెప్పుతున్నట్లు సమాచారం ఉందని అన్నారు. ఆ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ వరకు వార్షిక ఆదాయం తప్ప ఉన్నవారికి, అలాగే తల్లిదండ్రులు లేనివారికి కేజీబీవీలో చేర్చుకోవాలని నిబంధనలు ఉన్న అందుకు విరుద్ధంగా ఆ పాఠశాల అధికారులు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కూడా సరియైన సమాధానం చెప్పకుండా ఎస్ ఓ ఉన్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేజీబీవీ లో అనేక సమస్యలు ఉన్నావని వాటిని అన్నిటిని పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్ని వసతులను కల్పించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు భాను ప్రకాష్, ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

## సేవాలా ల్ సేన సామాజిక రాజకీయ శిక్షణ తరగతులు విజయవంతం చేయాలి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** హైదరాబాద్ ప్రగతి నగర్ లో సేవాలాల్ సేన సెంట్రల్ కమిటీ ఆదేశానుసారం సేవాలాల్ సేన నిర్వహించే రాష్ట్రస్థాయి సామాజిక రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని సేవాలాల్ రాష్ట్ర నాయకుడు తిరుపతి నాయక్ ఒకప్రకటనలో కోరారు గిరిజనులు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చెందాలన్నా ఉద్దేశంతో సామాజిక రాజకీయ శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం జరుగుతుందని అందులో భాగంగా సేవాలాల్ సేన వనపర్తి జిల్లా సేవాలాల్ యువకులు పెద్ద ఎత్తున వనపర్తి నుంచి వెళ్లాలని కోరారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల్లో జూన్ 28 29 తేదీలలో శిక్షణ తరగతులు నిర్వహించబడిందని ఈ శిక్షణలో ఏడు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు సేవాలాల్ సేన ఆవిర్భావ నేపథ్యము ప్రజాస్వామ్యం పరిరక్షణ ప్రస్తుతం రాజకీయ పరిణామ చైతన్యము బంజారా గిరిజనులకు సాంస్కృతి జీవన విధానం తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

## కస్తూర్బా బాలికల పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల విద్యలయాన్ని మండల విద్యాశాఖ అధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా పాఠశాలలోనే తరగతుల నిర్వహణ మరియు కిచెన్ షెడ్ లోని పరిశుభ్రత అలాగే అసంపూర్తిగా ఉన్న ప్రహరీ గోడ, మరియు విద్యాలయంలోని ప్రతి ఒక్క సిఆర్టి టీచర్లు సమయపాలన పాటించాలని, మరియు పాఠశాల సమయానికి రావాలని, కచ్చితంగా అందరూ టీచర్ డైరీలు రాయాలని, ప్రతిరోజు వేడివేడి ఆహారాన్ని బాలికలకు వడ్డించాలని కచ్చితంగా మెనూ పాటించాలని స్పెషల్ ఆఫీసర్ గోమతికి సూచించడం జరిగింది. అలాగే ఆహార నాణ్యత సరుకులు తెచ్చేటప్పుడు వాటిపై ముద్రించిన తేదీలను చూసి తీసుకోవాలని ప్రతిదీ నోట్ చేయాలని ప్రతిరోజు అటెండెన్స్ కు సంబంధించిన విషయాలను ఎప్పటికప్పుడు విద్యాశాఖ కార్యాలయానికి పంపాలని, ఎప్పటికప్పుడు ఆన్లైన్ పని పూర్తి చేయాలని తెలపడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమంలో ఎస్ ఓ గోమతి సిఆర్పి నర్సింహులు పాఠశాలలోనీ సీఆర్టీలు పాల్గొన్నారు.

## రైతులతో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ (దామరగిద్ద ) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళ వారం తెలంగాణ ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో మంత్రులు,ఎం ఎల్ ఏ లు కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు బరోసా నిధుల విడుదల తో రాష్ట్ర వ్యాప్తంగా రైతన్నల సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న మండల సింగల్ విండో చైర్మన్ పట్టి ఈదప్ప,మండల వ్యవసాయ శాఖ అధికారి,మని చందర్, బాపన్ పల్లి,కంసనపల్లి దామర గిద్ద క్లస్టర్ వ్యవసాయ అధికారులు,ఎస్టీ సెల్ జిల్లా నాయకులు శరణ్ నాయక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల్ రెడ్డి ,ఎస్సీ సెల్ నాయకులు ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల మూడు నెలల వేతనాలు పెండింగ్ - ఎం పి డి.ఓ సాయి లక్ష్మి కి వినతిపత్రం అందజేత



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (దామరగిద్ద) :** మండల పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో పనిచేస్తున్న కార్మికుల జీవితం చాలి చాలని జీతాలతో రెక్కాడితే కానీ డొక్కాడని కార్మికులు మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా మండల కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు.తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజిలయ్య గౌడ్ ధర్నాలో పాల్గొని మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులకు నెల నెల జీతాలు రాక కనీస అవసరాలకు కూడా అప్పులు చేసి కుటుంబాలను పోషించుకోవాల్సి వస్తుందని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వీరికి కూడ ఒకటో తారీకు జీతాలు చెల్లించాలని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ మండల కార్యదర్శి చెంద్రప్ప ,యూనియన్ నాయకులు దామోదర్, గోపాల్, పుల్లప్ప, భరత్, బుగ్గప్ప, సైదులప్ప తదితరులు పాల్గొన్నారు.

## నడిగడ్డ ఇథనాల్ వ్యతిరేక పోరుపాట గోడపత్రిక ఆవిష్కరణ



గద్వాల టౌన్ మేజర్ న్యూస్: నడిగడ్డ ప్రజల జీవితాలను విధ్వంసం చేసే విషతుల్య రసాయనాలు వెదజల్లే ఇథనాలు ఫాక్టరీ రద్దుకోసం పెద్ద ధన్వాడ పరిసర పన్నెండు గ్రామాల ప్రజలు రాజకీయాలకతీతంగా సమైక్యమై నిర్మించుకున్న పోరాటంపై రాజ్యం ప్రైవేట్ కంపెనీల ప్రయోజనాలు కాపాడడమే తన పవిత్ర కర్తవ్యంగా పోరాడే ప్రజలపై నిర్బంధ కేసులు మోపి జైళ్లకు పంపడం ద్వారా తన ప్రజా వ్యతిరేక స్వభావాన్ని బయట పెట్టుకున్నదనీ, భయభ్రాంతులకు గురిచేస్తే ఉద్యమం పెల్లుబుకుతుందనే సందేశంతో ఇక్బాల్ రాసిన పాట మంచి స్వరంతో రికార్డుగా రూపొందిన ప్రయత్నం అభినందనీయమనీ ప్రముఖులందరూ అభిప్రాయపడి ప్రశంసించారు. ఇథనాల్ వ్యతిరేక ఉద్యమ పోరుపాట పోస్టర్ ను నడిగడ్డ కళాకారుడు, అఖిలపక్ష కమిటీ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ఆవిష్కరించిన పాట వీడియో ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమావేశంలో నడిగడ్డ ఇథనాల్ వ్యతిరేక పోరాటానికి వెన్నుదన్నుగా ప్రజా సంఘులూ, ప్రజా రాజకీయ పార్టీలూ నాయకత్వం వహించి పోరాడే ప్రజల వెంట నిలబడాలని కామ్రేడ్ ఆంజనేయులు కోరారు. కవి, రచయిత జయన్న భవిష్యత్తులో ఇలాంటి మరెన్నో పాటలు సృష్టించాన్నారు.ప్రభుత్వ రంగంలో యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు మహోత్తరమైన ప్రజా పోరాటాల్లో సంపూర్ణ సహకారం ఉంటుందని అతికూర్ రెహమాన్ ఈ పాటకు సంఘీభావం ప్రకటించారు.గద్వాల జేఏసీ నాయకులు మధుసూదన్ బాబు స్పందిస్తూ ప్రజా పోరాటానికి సాహితీ రూపం ఇస్తూ ఉద్యమపాటను తీసుకురావడం ఈ పోరాట నేలకే గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఉప్పేరు నర్సింహా, బీఆర్ఎస్వి నాయకులు కుర్వ పల్లయ్య, దళిత ఐక్య వేదిక నాయకులు ఆర్. మోహన్, టీపీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, కృష్ణయ్య, సీనియర్ జర్నలిస్ట్ ఇస్మాయిల్, దౌలత్, అడ్వకేట్స్ వెంకటేశ్వర్లు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు. ముస్లిం రిజర్వేషన్ పోరాట సమితి నాయకులు రహేమతుల్లా ఆహ్వానంతో ప్రారంభమైన ఇథనాల్ వ్యతిరేక పోరు పాట ఆవిష్కరణ సమావేశనికి పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కో కన్వీనర్ డీ. హనుమంతు అధ్యక్షత వహించిన సభ ఉత్సాహభరితంగా కొనసాగింది.

## పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి: బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పారెడ్డి పిలుపుమేరకు వనపర్తి జిల్లా కేంద్రం కమాన్ చౌరస్తాలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో....ఒక మొక్కల పంపిణీ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమం మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధా ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కార్యక్రమంలో భాగంగా 550 మొక్కలను కమాన్ చౌరస్తాలో మహిళలను ఆహ్వానించి మొక్కలను పంపిణీ చేయడం జరిగిందని మొక్కలు తీసుకున్న ప్రతి ఒక్క మహిళ కూడా తమ ఇంటి ముందు వారి అమ్మకు ప్రేమకు గుర్తుగా మొక్కలు నాటి ఆ మొక్క పెరిగి పెద్దయ్యే వరకు మన ఇంట్లో చిన్న పిల్లలను సంరక్షించిన మాదిరిగానే సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునివ్వడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి. శ్రీశైలం మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పి. అలివేలమ్మ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు అశ్విని రాధ, కార్యక్రమ జిల్లా కన్వీనర్ జిల్లా ఉపాధ్యక్షులు బండారు కుమారస్వామి, ఉపాధ్యక్షులు సుమిత్రమ్మ రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి,వారణాసి కల్పన, గజరాజుల తిరుమలేష్, కాటమొని కృష్ణ గౌడ్ కార్యక్రమ కో కన్వీనర్ కొమ్ము శ్రీనివాసులు రాజశేఖర్ గౌడ్, మండల రాఘవేందర్, ఎద్దుల రాజు, రాయన్న, విజయ్, గోవిందు, బిస్తి శివ,కూన శ్రీకాంత్, యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా దూరక్రమణ విధానాలను ఖండించాలి.

**- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ.**




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రపంచంలోని దేశాలపై అమెరికా చేస్తున్న దురాక్రమణ విధానాలను ప్రజలు ముక్తకంఠంతో ఖండించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఉప్పేర్ నరసింహ అన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం గద్వాల పట్టణంలోని పాత బస్టాండులో ఇరాన్ పై అమెరికా చేస్తున్న దాడులకు వ్యతిరేకంగా కార్మికులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో సహజ వనరులు ఉన్న దేశాలపైన ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధిపత్యం చలాయించడానికి అమెరికా నిరంతరం దాడులకు పాల్పడుతూ దురాక్రమణ విధానాలను అనుసరిస్తున్నదని విమర్శించారు. అందులో భాగంగానే ముందుగా ఇజ్రాయిల్ దాడులకు అండగా నిలిచి, ఇప్పుడు తానే నేరుగా రంగంలోకి దిగి ఇరాన్‌పై దాడులు చేయడం యావత్ సమాజం వ్యతిరేకించాలన్నారు. ఐక్యరాజ్యసమితి సహా అనేక అంతర్జాతీయ సంస్థలు ఇరాన్ అణు ఆయుధాలను తయారుచేస్తుందనడానికి ఎటువంటి ఆధారాలు లేవని స్పష్టంగా తేల్చినప్పటికీ కేవలం ప్రపంచంపై ఆదిపత్యాన్ని చలాయించడానికి తన ఆయుధాల వ్యాపారాన్ని విస్తరించడానికి పాల్పడే ఇటువంటి ఆక్రమణ విధానాలను అందరు వ్యతిరేకించాలన్నారు. అమెరికా ఇజ్రయిల్ యుద్ధ కాంక్ష వల్ల ఇరాన్ చమురు రవాణాకు కీలకమైన హార్మోజు జలసందిని ఇరాన్ మూసివేయడం వల్ల ప్రపంచంలోని అనేక దేశాలకు తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని,యుద్దాల వల్ల ప్రపంచం వ్యాప్తంగా ప్రజల జీవనోపాదికి తీవ్ర విఘతం ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలో కూడా స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో వలస వాద,సామ్రాజ్య వాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడే దేశాలకు అండగా ఉంటామని రాసుకున్నామని అన్నారు.నూతన ఆర్థిక విధానాల ఫలితంగా భారతదేశం పై కూడా యుద్ధం ప్రభావం ఉంటుందని అన్నారు. యుద్దాల వల్ల దేశంలో నిరుద్యోగం పెరిగి పెట్రోల్ డీజిల్ ధరలు పెరిగి దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే అవకాశాలు ఉన్నాయని అన్నారు.సొంతంగా ఏదుగుతున్న తృతీయ ప్రత్యామ్నాయ పేద దేశాలు మరియు సహజ వనరులు ఉన్న దేశాలపై సామ్రాజవాద అమెరికా దాడులను వ్యతిరేకించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతి కోసం కమ్యూనిస్టులు చేసే పోరాటాలలో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్మికులు బాలకృష్ణ, మజ్జిగ ఆంజనేయులు, లక్ష్మన్న, రామకృష్ణ, సింగూటం విష్ణు, రామాంజనేయులు, గజేంద్ర నరసింహ పాల్గొన్నారు.

# అక్రమదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం..

- ప్రతి కేసులో పారదర్శకంగా విచారణ జరపాలి
- బాలానగర్ పోలీస్ స్టేషన్‌కు తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డి. జానకి



**బాలానగర్ మేజర్ న్యూస్ :** వార్షిక తనిఖీలలో భాగంగా మంగళ వారం మహబూబ్ నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, ఐపీఎస్ బాలానగర్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. స్టేషన్ సిబ్బంది విధులు, రికార్డులు, పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, సిబ్బంది సేవలపై ఏవైనా సమస్యలు ఉంటే తాము పరిశీలిస్తామని, విధుల విభజన (ఫంక్షనల్ వర్టికల్స్) ప్రకారం సమర్థవంతంగా సేవలందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహ రించి, ఫిర్యాదుదారులం దరికీ సమానంగా సేవలందించాలని, స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలు కాపాడుతూ అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఇసుక అక్రమ రవాణా, ఇతర అక్రమ కార్యకలాపాలపై నిఘా ఉంచాలని, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లను నవీకరించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రతి కేసులో నాణ్యత మరియు పారదర్శకతతో విచారణ జరిపి, శిక్షల శాతం పెంచే దిశగా కృషి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌లలో 5 అమలు తీరును పరిశీలించి, ఫైళ్ల నిర్వహణ పద్ధతులపై మార్గనిర్దేశం చేశారు. బాలానగర్ పోలీస్ స్టేషన్



ట్రాఫిక్ పరిస్థితులపై ఎస్పీ ప్రత్యేక దృష్టి... బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నేషనల్ హైవే ఉండటం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఎస్పీగుర్తించారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ పట్ల ప్రతి పోలీస్ అధికారి ప్రత్యేక శ్రద్ధ చూపాలని, హైవేపై రోడ్డు భద్రతా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంచే కార్యక్రమాలు నిర్వహించాలని, హెల్మెట్ ధరించని ద్విచక్ర వాహనదారులకు మరియు లైసెన్స్ లేకుండా వాహనం నడుపుతున్న వారికి కఠిన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్‌ను మరింతగా పెంచాలని, రాత్రి పెట్రోలింగ్ ముమ్మరంగా నిర్వహించాలని తెలిపారు. ప్రజల రక్షణే తమ ధ్యేయమని, అందుకు పోలీసులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. డీఎస్పీ రమణా రెడ్డి, జడ్చర్ల రూరల్ సీఐ నాగార్జున గౌడ్, ఎస్ఐలు, లెనిన్ గౌడ్ , హన్మంతు గౌడ్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# 2025 26 ఆర్థిక సంవత్సరానికి గాను రూ : 5290.33 వార్షిక రుణ ప్రణాళికను రూపొందించాం

## - జిల్లాస్థాయి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** 2025- 26 ఆర్థిక సంవత్సరానికి వనపర్తి జిల్లాలో రూ. 5290.33 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రకటించారు.మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల సమన్వయ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రూ. 5290.33 కోట్ల వార్షిక రుణ ప్రణాళికను ప్రకట్టించారు. ఇది గత సంవత్సరం కంటే 928.67 కోట్లు అధికం. ఇందులో అత్యధికంగా రూ. 3982.31 కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించినట్లు తెలియజేశారు. యం.ఎస్.యం. ఈ కింద రూ.429.50 కోట్లు ప్రయారిటీ సెక్టార్ కింద విద్య, గృహ నిర్మాణానికి రూ. 193.77 కోట్ల వార్షిక రుణ ప్రణాళిక ప్రకటించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అతి తక్కువ డబ్బులతో అత్యధికంగా లబ్ది చేకూరే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష యోజన బీమాను జిల్లాలోని బ్యాంక్ ఖాతాలు ఉన్న ప్రతి ఒక్కరికి చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బ్యాంకర్లను ఆదేశించారు. బ్యాంకర్లు సాధించిన లక్ష్యాల సమీక్ష సందర్భంగా జిల్లాలో ఆయా బ్యాంకులు చేసిన పి.యం జె జె బి వై, పి.యం.ఎస్.బి. వై బీమా పాలసీల పై కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి సురక్ష యోజన భీమా చేయించడానికి చెల్లించాల్సిన డబ్బులు సంవత్సరానికి కేవలం 20 రూపాయాలు మాత్రమే అని అదే ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి కి అయితే కేవలం 436 రూపాయలు కట్టడం వల్ల ప్రమాద వశాత్తూ ఏమైనా జరిగితే ఒక్కో భీమా పాలసీ నుండి 2 లక్షల రూపాయలు చొప్పున వస్తాయన్నారు. కానీ బ్యాంకర్లు నిర్లక్ష్యం వల్ల ఖాతాదారులకు భీమా చేయించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు బ్యాంకర్లు



అవగాహన కల్పించాలని, సంవత్సరానికి 20 రూపాయలు, 436 పెద్ద విషయం కాదన్నారు. జిల్లాలో 381786 ఖాతా దారులు ఉంటే పి.యం.జె జె బి వై కింద భీమా చేయించిన వారు కేవలం 78,607 మాత్రమే ఉన్నారని అందులోనూ రెన్యువల్ చేయించుకున్న వారు 62913 ఖాతాదారు లు అని తెలిపారు. అదేపి.యం.ఎస్.బి.వైలో 199,995 మంది భీమా చేయించుకున్నారు. వచ్చే సమావేశం వరకు భీమా చేసిన వారి సంఖ్య గణనీయంగా పెరగాలని లేకుంటే చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అదేవిధంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధికి చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. వ్యవసాయ రంగానికి రైతులకు రుణాలు ఉదారంగా ఇవ్వాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, డిప్యూటీ రీజినల్ అధికారి మురళి కృష్ణ, చీఫ్ మేనేజర్ లోకేష్, లీడ్ బ్యాంక్ మేనేజర్ శివకుమార్,డి.ఆర్డీఓ పి.డి ఉమాదేవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశం

**మక్తల్ మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ అర్బన్ శాఖ ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అమృతకాలం సేవ సుపరిపాలన కేంద్ర సంక్షేమానికి 11 ఏళ్లు పూర్తి సందర్భంగా పట్టణ కేంద్రంలోని ఏ ఆర్ ఎం ఫంక్షన్ హాల్ లో మక్తల్ పట్టణ కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా



బిజెపి రాష్ట్ర నాయకులు కొండయ్య హాజరై మాట్లాడుతూ... బూత్ లెవెల్ నుండి మండల జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు గత 11 ఏళ్లుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలకు వివరించి వారిని పార్టీ వైపు ఆకర్షితులను చేయాలని అన్నారు మోడీ ఆధ్వర్యంలో ఇటీవల చేపట్టిన ఆపరేషన్ సిందూర్ చారిత్రాత్మకమైన అంశం అని అన్నారు. ఈ సందర్భంగా మక్తల్ అర్బన్ మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కర్ని స్వామి, సోమశేఖర్ గౌడ్, కల్లూరీ నాగప్ప, దేవరింటి నరసింహారెడ్డి, మల్లికార్జున్, బిజెపి అర్బన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి , అర్బన్ మండల ప్రబారి ప్రతాప్ రెడ్డి, మక్తల్ మండలం మాజీ అధ్యక్షులు లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ కొండయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి నరేందర్ , కురువ లింగం, టప్పా అశోక్, మాజీ వార్డు సభ్యులు రేణుక నరసింహ, సుకన్య శేఖర్,బుగ్గన, కావలి సత్యనారాయణ, తిరుపతి వెంకటేష్, సూర్య ఆంజనేయులు,రాజశేఖర్ ,శివరాములు, విద్యాసాగర్, రాకేష్ ,బ్యాటరీ రాజు, బీజేవైఎం నాయకులు మహేష్ సాగర్, బీజేవైఎం మండల అధ్యక్షులు పీకే నరసింహ, నాగరాజు గౌడ్, రాజ గౌడ్, రంకుల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో మొక్క నాటాలి : డికె. స్నిగ్ధా రెడ్డి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గద్వాల పట్టణంలోని అంబా భవాని టెంపుల్ లో జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు టి.క్రిష్ణ వేణి ఆద్వర్యంలో అమ్మ పేరుతో ఒక మొక్క. జూన్ 5 అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్ 5 నుండి ఆగష్టు 15 వరకు ప్రతి ఒక్కరూ తమ మాతృమూర్తి పేరిట ఒక మొక్క నాటి, దాన్ని పరిరక్షిస్తూ, పర్యావరణాన్ని కాపాడలని ఉద్దేశంతో వార్డు ప్రజలకు ఈ రోజు మొక్కలు పంపిణీ చేసిన బిజెపి జిల్లా ఇంచార్జి డికె. స్నిగ్ధా రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డికె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ ప్రతీ భారతీయ పౌరుడు 'ఏక్ పేడ్ మాకే నామ్' నినాదంతో తమ తల్లి పేరుతో ఒక్కో మొక్కను నాటాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. అలాగే జీవ వైవిధ్య పరిరక్షణ, భవిష్యత్ తరాలకు హరిత భూమిని అందించేందుకు మనమంతా సామూహిక బాధ్యతగా భావించాలని అభిప్రాయపడ్డారు. వాతావరణ మార్పులపై పోరాటానికి, భవిష్యత్ తరాల పరిరక్షణకు మొక్కలు నాటడమే శరణ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అక్కల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ,మాజీ కౌన్సిలర్ కుమ్మరి శ్రీను ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ , జిల్లా ఐటీ సెల్ కన్వీనర్ చిత్తారికిరణ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు,తిరుపతి రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు గీత రెడ్డి, ఢిల్లీవాల కృష్ణ, మోహన్ రెడ్డి,కుమ్మరి వెంకటేష్, రెడ్డప్ప,లత్తి పురం రామిరెడ్డి, రామకృష్ణ,శంకర్ ,రాజు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (దామరగిద్ద) :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామం లో ఘనంగా ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమం జరిగింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో నిరుపేదలకు ఇండ్లు రావడం వాటిని నిజమైన పేదలకు ఇండ్లు కట్టించడం ఎంతో ఆనందం మరియు ఎంతో సంతోషంతో లబ్ధిదారులు ఇండ్లకు ముగ్గు వేయించుకున్నారు. ఈ సందర్భంగా వారు ప్రజా ప్రభుత్వంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి స్థానిక శాసన సభ్యురాలు చిట్టెం పర్ణికరెడ్డికి ఇందిరమ్మ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, భగవంతుగౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు నవీన్‌రెడ్డి, గోవింద్‌రెడ్డి,ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ హౌసింగ్ డిప్యూటీ ఏ ఈ హరికృష్ణ, కాకర్ల భీమయ్య, పంచాయతీ కార్యదర్శి కళావతి మహిళలు,యువకులు మొదలగు వారు పాల్గొన్నారు.

## సీనియర్ జర్నలిస్ట్‌ను పరామర్శించిన వివిద పార్టీల నాయకులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీనియర్ జర్నలిస్ట్ భీంశేన్ రావును వివిధ పార్టీల నాయకులు పరామర్శిం చారు.ఆయన సతీమణి నాగేశ్వర్ మంగళవారం తెల్లవారు జామున గుండె పోటుతో మృతి చెందారు .వీరికి ఇద్దరు కుమారులు రఘు ప్రేమ్ ప్రభుత్వఉపాధ్యాయులు వెంకటేష్ ప్రసాద్ బ్యాంక్ ఉద్యోగిగా పనిచేస్తున్నారు. ఆమె మృత దేహానికి మాజీ కాంగ్రెస్ పార్టి జిల్లా అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజి మాజీ మార్కెట్ చేర్మెన్ బండి వేణు గోపాల్ సరాఫ్ నాగరాజు గందె చంద్రకాంత్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సలీమ్ శక్తి పీఠం వ్యవస్థ పకులు డాక్టర్ స్వామి శాంత నంద్ తోపాటు పాత్రికేయులు బ్రహ్మణ సేవా సమైక్య సభ్యులు పూలమాలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భింశేన్ రావును పరామర్శించారు.

## మాజీ ప్రధాని.. స్వతంత్ర సమరయోధులు తప్పని అవమానాలు

### - నేహ్రు కాలికి కట్టిన కాంగ్రెస్ నాయకుల బ్యానర్



**జడ్చర్ల అర్బన్, మేజర్ న్యూస్:** దేశానికి స్వతంత్రం తెచ్చిన జాతీయ నాయకులకు జడ్చర్లలో అవమానాలు తప్పడం లేదు.. రోడ్డు పై అడ్డంగా మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం ఉండగా తొలగించడానికి కొందరు అడ్డం పడడంతో ఆయనకు అవమానం తప్పడం లేదు. ఇక స్వతంత్ర ఉద్యమంలో పాల్గొనడమే కాకుండా దేశ మొదటి ప్రధాన మంత్రి కంటే తామే గొప్ప వాళ్లమన్న విధంగా మారింది కొందరి పరిస్థితి. ఈ రోజు కాంగ్రెస్ పార్టీలో ఉంటూ అందుకు కారణమైన మాజీ ప్రధాన మంత్రి నెహ్రూ నీ కూడా మర్చిపోయి మరి పుట్టిన రోజు వేడుకలకు బ్యానర్లు కడుతున్నారు. ఓ యువ నాయకుడి పుట్టిన రోజు సందర్భంగా సిగ్నల్ గడ్డ పై ఉన్న ఇందిరా గాంధీ చౌరస్తాలో గల నెహ్రూ విగ్రహ కాలికి తాడు కట్టి బ్యానర్ కట్టడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది. కాంగ్రెస్ పార్టీ నాయకుడి బ్యానర్ కాబట్టి అందరూ మౌనంగా ఉన్నారు ఇదే వేరే వాళ్ళది అయితే నెహ్రూకు అవమానం అంటూ నానా హంగామా చేసేవారని ప్రజలు గుస గుసలాడుకుంటున్నారు.

## సిడిపిఓకు సమ్మె నోటీసు అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** జూలై 9 న జరిగే ఆల్ ఇండియా సమ్మె లో అంగన్వాడీలందరూ పాల్గొంటారని కోరుతూ మంగళవారం తెలంగాణ అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కల్వకుర్తి ఐసిడిఎస్ సిడిపిఓ భాగ్యమ్మ కు సమ్మె నోటీస్ అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు మాసమ్మ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం స్కీమ్ వర్కర్ల జీతాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు, అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ స్కీం ద్వారా నడిచే ఐసిడిఎస్ పథకానికి బడ్జెట్లో నిధులు ప్రతి సంవత్సరం తగ్గిస్తూ వస్తున్నదని అంగన్వాడి ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని అన్నారు. కనీస వేతనం 26000 ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాళీ పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి ఉద్యోగ విరమణ సందర్భంగా ఇచ్చే రిటైర్మెంట్ బెనిఫిట్స్ను ఎన్నికల కంటే ముందు నుండి రిటైర్మెంట్ అయిన వారందరికీ వర్తింపజేయాలని అన్నారు. జూలై 9న జరిగే సార్వత్రిక సమ్మె ఒక్క బీఎంఎస్ తప్ప దేశంలోని అన్ని ట్రేడ్ యూనియన్స్ పిలుపు ఇవ్వడంతో సమ్మెలో అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు శోభావతి, మహాలక్ష్మి ,స్వప్న, రావులమ్మ, బీబీ, శారద, నారాయణమ్మ, ఫాతిమా, తదితరులు ఉన్నారు.

## తండాకు బస్సు సౌకర్యం చిరకాల కోరిక నెరవేరింది అంటున్న స్థానికులు




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ (దామరగిద్ద):** మండల పరిధిలోని సుద్దబండ తండా ప్రజలు ఎన్నో ఏళ్లుగా బస్సు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే స్థానికులు ఇట్టి విషయాన్ని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఆమె వెంబడే అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో అధికారులు స్పందించి బస్సు సౌకర్యం కల్పించారు.ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్న చిరకాల కోరిక తీర్చిన ఎం ఎల్ ఏ డా.చిట్టెం పర్ణికా రెడ్డి కి అలాగే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కుంభం శివ కుమార్ రెడ్డి కి డిపో మేనేజర్ కి లావణ్య కి కృత్ఞతలు మరియు ధన్యవాదాలు తెలియజేశారు.

## కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో న్యాయవిజ్ఞాన సదస్సు



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ నాగర్‌కర్నూల్ ఆధ్వర్యంలో తాడూరు మండల పరిధిలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీమతి నసీం సుల్తానా సెక్రెటరీ డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ నాగర్ కర్నూల్ హాజరై పాఠశాల విద్యార్థినులతో మాట్లాడుతూ పాఠశాల చాలా ఆహ్లాదకర వాతావరణంలో నిర్మించబడి ఉన్నది అన్నారు విద్యార్థినిలు అందరూ ఉన్నత చదువులు చదివి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని అన్నారు మనం చిన్నప్పటినుంచే ఒక లక్ష్యాన్ని నిర్మించుకోవాలి అన్నారు దాని ప్రకారం ప్రణాళిక బద్ధంగా చదువుతూ మనం అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి అన్నారు మీ పై మీ తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు అన్నారు ప్రభుత్వం ఉచితంగా విద్యను అందిస్తుంది అన్నారు విద్యతో పాటు ఇతర సౌకర్యాలు అయినా పుస్తకాలు ,దుస్తులు ,భోజన వసతి ఉచితంగా కల్పిస్తుంది అన్నారు మనం అనుకున్న లక్ష్యాలు నెరవేరాలంటే చదువు తప్ప మరే ఇతర అలవాట్లు లేకుండా మనోధైర్యంతో ముందుకు సాగాలి అన్నారు పాఠశాలలో వంటగదిని పరిశీలించారు అలాగే తరగతి గదులు డార్మెటరీ గదులు పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ , ఉపాధ్యాయునిలు,విద్యార్థినిలు పాల్గొన్నారు .తదనంతరం తాడూరు గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా పరిశీలించారు వారికి కల్పిస్తున్న మౌలిక వసతులను పరిశీలించారు పిల్లలకు వండిన ఆహార పదార్థాలను రుచి చూడడం జరిగింది పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. తదనంతరం జ్ఞానేశ్వర వాత్సల్య మందిరం ను సందర్శించి అక్కడ వారికి కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు వారి వంటగదిని మరియు ఆహార పదార్థాలను పరిశీలించారు పిల్లలతో మాట్లాడుతూ మంచి క్రమశిక్షణతో చదివి అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవాలి అన్నారు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులను అభినందించారు.

## రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకొని లాభసాటి పంటలను సాగు చేయాలి

### - రూ :9 వేలకోట్ల రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాలో జమ చేశాం

### - రైతు సంబరాల వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పెట్టుబడిగా వేడిన రైతు భరోసా డబ్బులను సద్వినియోగం చేసుకొని లాభసాటి పంటలు సాగు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జూన్ 16 నాడు ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం నుండి రైతు నేస్తం కార్యక్రమం సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలోని రైతులందరికీ రూ. 9 వేల కోట్లు తొమ్మిది రోజుల్లో రైతుల ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం సచివాలయం రాజీవ్ విగ్రం వద్ద ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని 1600 రైతు వేదికల్లో వీడియో కాన్ఫర్స్ ద్వారా రైతులు హాజరై వీక్షించగా వనపర్తి జిల్లాలోని 43 రైతు రైతు కేంద్రాల్లో రైతులు పాల్గొని సంబరాలు చేసుకున్నారు. ఇందులో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, మదనపూర్ మార్కెట్ కమిటి చైర్మన్ ప్రశాంత్, రైతులు పెద్దమొత్తంలో కొత్తకోట మండలంలోని అమడబాకుల గ్రామ రైతు వేదికలో పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోనీ 196683 రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు జమ చేయడం జరిగిందని, సాంకేతిక కారణాల వల్ల లేదా మరే ఇతర కారణాల వల్ల డబ్బులు రాని వారు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వం పెట్టుబడి సాయం కింద ఇచ్చిన డబ్బులను సద్వినియోగం చేసుకొని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు కొనుక్కొని లాభసాటి వ్యవసాయం చేసుకోవాలని సూచించారు. రైతులు వరి పంట మాత్రమే కాకుండా పామాయిల్ సాగు, చిరు ధాన్యాలు, కూరగాయల సాగు వంటి పంటలను సాగు చేసి లాభాలు ఆర్జించాలని తెలిపారు. వడ్లు వేస్తే మాత్రం సన్న రకం వడ్లు వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి విజయ భాస్కర్ కొత్తకోట తహసిల్దార్ వెంకటేశ్వర్లు మదనాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రశాంత్, ఎ .ఓ జాస్మిన్ , టెక్నికల్ ఏవో మాధురి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పేదల పక్షపాతి

### - ప్రపంచ నలుమూలల వ్యాపిస్తున్న భారత కీర్తి బిజెపి జిల్లా ఇంచార్జి డి.కె. స్నిగ్ధా రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బీంపురం,ఉప్పేర్ గ్రామంలో మండల అధ్యక్షుడు తిమ్మా రెడ్డి ఆధ్వర్యంలో వికసిత్ భారత్ అమృత్ కాల్ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు సుపరిపాలన సందర్భంగా రచ్చబండ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిలుగా బిజెపి పార్టీ జిల్లా ఇంఛార్జి డి.కె. స్నిగ్ధా రెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల అవినీతిరహిత సుపరిపాలన భారతదేశానికి స్వర్ణ యుగం అని, ఈ దేశ సర్వతోముఖాభివృద్ధికి చేపట్టాల్సిన అనేక రకాల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు దిగ్విజయంగా కొనసాగుతున్నాయని అన్నారు.నరేంద్ర మోడీ పేదల పక్షపాతి అని దీనికిగాను అంత్యోదయ స్ఫూర్తితో పేదలకు ఉజ్వల పథకం కింద ఉచిత సిలిండర్లు అందించామని, స్వచ్ఛ భారత్ మిషన్ కింద టాయిలెట్ల నిర్మాణం చేశామని, ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద పేదలకు పక్కా ఇళ్ల నిర్మాణం కోసం అనేక కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని, పేదలకు ప్రతినెల ఉచిత బియ్యం ఇస్తున్నామని, రైతుల సంక్షేమం కోసం కిసాన్ సమ్మాన్ నిధి, ఫసల్ బీమా యోజన, పంటలకు మద్దతు ధరల పెంపు వంటి అనేక కార్యక్రమాలు కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని పేర్కొన్నారు.సామాజిక న్యాయం భారతీయ జనతా పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమని, బిజెపి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు భారతదేశ కీర్తిని ప్రపంచ నలుమూలల చాటుతుందని, కార్యకర్తలు అందరూ గ్రామాలలో నరేంద్ర మోడీ చేపట్టిన కార్యక్రమాలు గడపగడపకు చేర్చాలని, బూత్ స్థాయిలో పార్టీ పటిష్టమైతేనే, తెలంగాణలో అధికారంలోకి వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు, జిల్లా మాజీ అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, బిజెపి సీనియర్ నాయకులు మిర్జాపురం రామచంద్ర రెడ్డి,రాజేష్ అయ్యా, హన్మంత రాయ, రఘు గౌడ్, సంజీవ్ నాయుడు, శేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చాఆంజనేయులు ,సుధాకర్ రెడ్డి, వేమ రెడ్డి, తిప్పన్న, పాండు, దోర్నాల శేఖర్, మోతి లాల్ చెనుగొని పల్లి శ్రీనివాసులు,శ్యామ్ రావ్ తదితరులు ఉన్నారు..

## పోరాటాల స్ఫూర్తి ఏఐఐఈఏ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** భారతీయ జీవిత బీమా ఎల్.ఐ.సి. ఉద్యోగుల సంఘం ఏఐఐఈఏ కల్వకుర్తి శాఖ అధ్వర్యంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు హుస్సేన్ పాష మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలను పోరాటాల ద్వారానే సాధ్యమని, ఇందుకు ఏఐఐఈఏ ఒక ఉదాహరణని తెలిపారు, ఎన్నో విజయాలను ఏఐఐఈఏ ఉద్యమాల ద్వారానే సాధించుకున్నదని చెప్పారు. ఇంకా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు ఉద్యోగాల నియామకం, అందరికి పాత ఫెన్షన్,పాలసీలపై జీ ఎస్టీ తొలగింపు, రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలు ప్రైవేటీకరణ ఎఫ్డీ ఐలకు వ్యతిరేకంగా జూలై తొమ్మిదిన జరుగనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఏఐఐఈఏ పాల్గొంటున్నదని చెప్పారు. అందులో తీసుకున్న నిర్ణయప్రకారం నిరసన తెలియ జేయడం జరిగిందన్నారు. ఏఐఐఈఏ డెబ్బై ఐదు వసంతాల ఉత్సవాలను ప్లాటినం జూబ్లీ సెలబ్రేషన్స్ జరుపుకుంటున్న సంధర్భముగా ఏజెంట్లకు నూతన వ్యాపార కాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు అభిషేక్, సౌమ్య, కృష్ణారెడ్డి, శ్రీధర్, శ్రీకర్, నాగేష్, ప్రతాప్, అనురాగ్, ప్రవీణ్, నిరంజనమ్మ, లక్ష్మి, ఖాజా, రవూఫ్, శేఖర్,, మల్లేష్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులు చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు - ఎస్సై తిరుపాజి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో బంగారు భవిష్యత్తు ఉంటుందని ఎస్ఐ తిరుపాజి తెలిపారు. మంగళవారం మండలంలో ఉన్న చంద్రా స్ పల్లి గ్రామ పంచాయతీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న పదో తరగతి విద్యార్థులు మండలంలోని టాపర్లుగా నిలిచిన నలుగురు విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి విజయభాస్కర్ రెడ్డి, ఖాజీపూర్ మాజీసర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి, కోయిలకొండ మాజీ సర్పంచ్ కృష్ణయ్య హాజరై మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదువుకోవడానికి విద్యార్థులకు అన్ని వసతులు ఉన్నాయని తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు. అదేవిధంగా పదో తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులై కోయిలకొండ మండల టాపర్లు గా మార్కులు సాధించిన విద్యార్థులకు ఖాజీపూర్ మాజీ సర్పంచ్ కల్పనా బుచ్చిరెడ్డి పదివేల రూపాయల బహుమతి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల దేవి, మాజీ సర్పంచ్ గోపాల్ యాదవ్, వెంకటయ్య, రఘుపతి రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా సామ్రాజ్యవాదానికి పాడె కట్టాలి: సిపిఐ నేతలు



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తమ ఆయుధాల వ్యాపార విస్తరణ కోసం దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్, అమెరికా సామ్రాజ్యవాదానికి పాడె కట్టాలని సిపిఐ నేతలు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి అంబేద్కర్ చౌక్ లో ఇరాన్ పై అమెరికా దాడికి వ్యతిరేకంగా ఎర్రజెండాలు ధరించి నిరసన తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, తదితరులు మాట్లాడారు. ప్రపంచంలో యుద్ధాలను ప్రోత్సహించి అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మానవ వినాశనం చేస్తున్నారని విమర్శించారు. తమ దేశం అమెరికాతో అణు ఒప్పందం చేసుకోలేదన్న కారణంతో ఇరాన్ అణుయుధాలు తయారు చేస్తున్నన్ని అంతర్జాతీయ అను శక్తి సంస్థ అమెరికా ఇంటలిజెన్సీ కూడా ఎలాంటి ఆధారాలు లేవని వెల్లడించిన ఇరాన్ పై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాంబుల వర్షం కురిపించారని, ఇది అమానుషమన్నారు. ఉక్రెయిన్, ఇరాన్, ఇజ్రాయిల్, పాలస్తీనా, పాకిస్తాన్ తదితర దేశాల మధ్య యుద్ధాలను ప్రోత్సహిస్తున్నారు. యుద్ధం వద్దు-ప్రపంచశాంతి ముద్దు అన్నారు. శాంతితోనే ప్రపంచ ప్రజలు సంతోషంగా ఉంటారని, ప్రపంచంలోనిదేశాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి అన్నారు. యుద్ధాలతో మానవ మనుగడకే ప్రమాదం అన్నారు. ఐక్యరాజ్యసమితి జోక్యం చేసుకొని యుద్ధాలను నివారించాలన్నారు. ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ,సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు రాబర్ట్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మోష, జన జ్వాల,ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతుబ్,పృథ్వీ నాదం,లక్ష్మీనారాయణ, జయమ్మ, జ్యోతి,గంధం నాగరాజు,పాషా,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనలో విద్యార్థులు భాగస్వామ్యం కావాలి. జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్



**మక్తల్ మేజర్న్యూస్:** మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలలో భాగంగా మక్తల్ విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు, మత్తు పదార్థాల మహమ్మారికి దూరంగా ఉంటూ, ఉజ్వల భవిష్యత్తు కొరకు బాటలు వేసుకోవాలని, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని జిల్లా యస్పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ పిలుపునిచ్చారు.మంగళవారం మక్తల్ పట్టణంలోని ఎంజేపీటీబీసీడబ్ల్యు ఆర్ ఎస్ బాయ్స్, అంబేద్కర్ నగర్ ఐలిన్ స్కూల్ లో ఏర్పాటు చేసిన మత్తు పదార్థాల నిర్మూలన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ మాట్లాడుతూ విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది. ఈ సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ భవిష్యత్తు అంధకారమయమవుతుంది .ఇది కేవలం మీ ఆరోగ్యాన్ని మాత్రమే కాదు, మీ కుటుంబాన్ని, మీ కలలను కూడా నాశనం చేస్తుంది. ఈ కార్యక్రమాలలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, యస్ ఐ లు భాగ్య లక్ష్మీ రెడ్డి, అశోక్ బాబు, డి వై ఎస్ ఓ వెంకటేష్, ఎంఈఓ అనిల్ గౌడ్, ప్రిన్స్ పాల్ రాములు, పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజలకు సమర్థవంతంగా సేవలు అందించాలి జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలని జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ అన్నారు. మంగళవారం జిల్లా యస్.పి యోగేష్ గౌతమ్ ఐపీఎస్ మక్తల్ పోలీస్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ల పరిసరాలను, పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు ఎక్కువ ఏలాంటి కేసులు వస్తున్నాయని, రిసెప్షన్ స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అలసత్వం వహించవద్దని, కేసు నమోదు అయినా వెంటనే రిసిప్ట్, ఎఫ్ఐఆర్ కాపీ తప్పకుండా ఇవ్వాలని సూచించారు. ప్రజలు తీసుకువచ్చే ఫిర్యాదులను పెండింగ్లో ఉంచకుండా బాధితుల పిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని సూచించారు. బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణా, పిడిఎస్ రైస్, మత్తు పదార్థాల అక్రమ రవాణా ను నియంత్రించేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ..వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. పోలీస్ శాఖ నూతన టెక్నాలజీ అధునాతన టెక్నాలజీ ఉపయోగిస్తున్న దాని గురించి పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచిం చారు. సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలి అని సూచించారు. మక్తల్ సీఐ రామ్ లాల్,ఎస్ఐ లు భాగ్యలక్ష్మి రెడ్డి, ఆచారి, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఉప్పునుంతలు మండలంలో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమము భాగంగా ఉప్పునుంతల మండలంలో గ్రామ రైతు వేదికలైన ఉప్పునుంతల, మర్రిపల్లి, పెరటివానిపల్లి గ్రామాలలో మంగళవారం సా.5.00 గంటలకు గౌరవ ముఖ్యమంత్రి గారు రైతులతో ముఖాముఖి కార్యక్రమము ప్రత్యక్ష ప్రసారం రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్సు ద్వారా రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమము మరియు సందేశము రైతులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు వీక్షించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కొర్ర రమేష్, క్లస్టర్ ఏఈఓలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇరాన్ పై అమెరికన్ సామ్రాజ్యవాద దాడిని ఖండించండి - సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** ఇరాన్ దేశంపై అమెరికన్ సామ్రాజ్యవాదులు చేసిన యుద్ధ దాడిని ప్రపంచ ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని సీపీఐఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఇరాన్ పై అమెరిక, ఇజ్రాయెల్ దాడులకు నిరసనగా మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యస్. కిరణ్ మాట్లాడుతూ... మార్కెట్ ను జయించడం కోసం అమెరికన్ సామ్రాజవాదులు తమ తొత్తు ప్రభుత్వాలను ఆసరా చేసుకుని మిగతా ప్రపంచ దేశాలపై దాడులకు దిగుతూ భయ భ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఇరాన్ పై అమెరికా సామ్రాజ్యవాద దురాక్రమణ దాడిని ప్రతి ఒక్కరు ఖండించాలని యస్.కిరణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి భగవంతు, సీపీఐఎం.ఎల్ మాస్ లైన్ జిల్లా కార్యవర్గ సభ్యులు యస్ కిరణ్, టి యు సి ఐ జిల్లా ఉపాధ్యక్షులు ఏజీ భుట్టో, పి ఓ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు శారద, పి డి యస్ యు జిల్లా కార్యదర్శి అజయ్ పి వై ఎల్ జిల్లా నాయకులు మల్లేష్, సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు బుడ్డ కిష్టప్ప, మైమూద్, ఆనంద్, అయ్యప్ప, నాగన్న, రాజు, పాండు, మల్లేష్, కోరి రాము, గట్టపోల్లరాజు , నరసమ్మ , జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## అమెరికా ఇరాన్ పై దాడి చేయడం సరైనది కాదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమెరికా ఇరాన్ పై దాడి చేయడం సరైనది కాదని సిపిఐ రాష్ట్ర నాయకులు ఫయాజ్, సిపిఎం జిల్లా నాయకులు ఏపీ, మల్లయ్య అన్నారు. మంగళవారం వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో సిపిఎం, సిపిఐ నాయకులు కల్వకుర్తిలోని పాలమూరు చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుద్ధాల వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతారని ఆర్థికంగా ఆరోగ్యపరంగా గత మొదటి ప్రపంచ యుద్ధం రెండవ ప్రపంచ యుద్ధం పర్యవసనాలు చూస్తే అర్థమవుతుందన్నారు, ఎక్కడ యుద్ధాలు జరిగినా అమెరికా జోక్యం చేసుకోవడం పరిపాటిగా మారిందని ప్రపంచంలో పరిస్థితులు చూస్తే మూడవ ప్రపంచాన్ని యుద్ధానికి దారి తీసేలా ట్రంపు వ్యవహార శైలి కనిపిస్తుందని అన్నారు. ప్రపంచ శాంతి కోసం పార్టీలకతీతంగా మేధావులు ఆలోచించాలని అమెరికా ప్రపంచదేశాలలోని అంతర్గత విషయాలలో జోక్యం చేసుకోవడం ఇతర దేశాలపై ఆంక్షలు దాడులు చేయడం సరైంది కాదన్నారు, అదేవిధంగా రెండు దేశాల మధ్య యుద్ధాలు సృష్టించి బాంబులు అమ్ముకోవడం వ్యాపారం చేసుకుంటుందని తెలిపారు. ఇలాంటి విషయాలను అన్ని దేశాలలోని మానవతావాదులందరూ వ్యతిరేకించాలని అన్నారు. మన దేశ అంతర్గత విషయాలలో జోక్యం చేసుకున్నా ,ట్యాక్సీలు పెంచుతామని చెప్పినప్పటికీ మోడీ నోరు మెదపకపోవడం చూస్తే మోడీ ట్రంపుకు భయపడుతున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి, ఆంజనేయులు, సిపిఎం సీనియర్ నాయకులు చిలుక బాల్ రెడ్డి, సిపిఐ కల్వకుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ పరశురాములు, సిపిఐ జిల్లా నాయకులు గోపాల్, శివ శంకర్, భరత్, సిపిఎం నాయకులు బొల్లె జగన్, బాలస్వామి సిఐటియు నాయకులు శంకర్ ,మల్లేష్ ఉన్నారు.

## నూతన ఎంపీఓగా బాధ్యతలు స్వీకరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** నవాబుపేట్ మండల నూతన ఎంపీఓగా మహమ్మద్ నసీర్ అహ్మద్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు, ఎంపీడీవో జయరాం నాయక్ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెండెంట్ గోవింద్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వనజ కుమారి, పంచాయతీ కార్యదర్శులు స్వాగతిస్తూ శాలువా,పూల బొకేతో ఘనంగా సన్మానించారు.నవాబుపేటలో ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న భద్రూ నాయక్ సాధారణ బదిలీలలో భాగంగా కోయిలకొండ మండలానికి వెళ్లగా, కోయిలకొండ ఎంపీఓగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ నసీర్ అహ్మద్ నవాబుపేట్ మండలానికి వచ్చారు.

### చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలి



**గండీడ్ మేజర్ న్యూస్:** చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని విద్యార్థులకు పోలీస్ సిబ్బంది అవగాహన కల్పించారు.మంగళవారం గండీడ్ మండల కేంద్రంలోని విశ్వభారతి జూనియర్ కాలేజీలో సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. యువత సరదాగా మొదలుపెట్టిన ఈ అలవాటు వ్యసనంగా మారి భవిష్యత్తును నాశనం చేస్తుందని తెలిపారు. విద్యార్థులు తమ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తున్నట్లు అనుమానించిన, విక్రయించినట్లు తెలిసిన పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, కాలేజీ లెక్చరర్లు పాల్గొన్నారు.

### సీసీ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో మంగళవారం ఎస్సీ కార్పొరేషన్ నుండి ఎంఎల్ఏ జి. మధుసూదన్ రెడ్డి మంజూరి చేయించిన రూ. 4లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులను కాంగ్రెస్ నాయకులు ప్రారంభించారు.కార్యక్రమం లో డీసీసీ కార్యదర్శి జి. విజయ్ మోహన్ రెడ్డి, సీనియర్ నాయకుడు దశరథ్ రెడ్డి, మదనాపురం మార్కెట్ కమిటీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మునగాల హనుమంతు, మునగాల మోహన్, మునగాల అంజన్న లు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు భరోసా సంబరాలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా,9రోజుల్లో 9వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి, 1కోటి, 49లక్షల, 39వేల, 111ఎకరాలకు రైతు భరోసా అందించినందుకు, మండల పరిధిలోని రుద్రారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు భరోసా సంబరాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ హరలింగం,మండల ఎంపీఓ మహమ్మద్ నసీర్ అహ్మద్,కాంగ్రెస్ నియోజకవర్గ కోఆర్డినేటర్ దారా భాస్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు భూపాల్ రెడ్డి, సురేష్, ఖాజా, ఎఈఓ మౌనిక,ఎఈఓ గౌతమి,శంకర్ నాయక్,పురుషోత్తం రెడ్డి,ప్రేమ్ చంద్, చిర్ర సత్యం,ప్రభాకర్ అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్న రిటైర్డ్ ఈవో



**మల్లకల్ మేజర్ న్యూస్:** శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానము కార్యనిర్వాహణాధికారిగా పనిచేసే రిటైర్డ్ అయిన ఈవో ఎన్ గురురాజు మంగళవారం శ్రీ తిమ్మప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మధుసూదనాచారి అర్చనలు నిర్వహించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దేవాలయానికి ఆయన పని చేసిన రోజులను గుర్తు చేసుకున్నారు.

### భౌతికకాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించిన గద్వాల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** గట్టు మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామంలో కుర్వ ఆటో ఆంజనేయులు అనారోగ్యంతో మృతి చెందాడు. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు వెంటనే విషయం తెలుసుకొని వారి స్వగృహానికి వెళ్లి, ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి,నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి,తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. వీరి వెంట,నూర్ పాషా,రాజు నాయుడు, నెంబర్ మల్లేష్, రామాంజనేయులు, నాగేష్, రాముడు, కిష్టప్ప, ఎల్లప్ప, డొల్ల మల్లేష్, నరసింహులు, రవిచంద్ర, కొత్తపల్లి అంజి ,మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మాదక ద్రవ్యాతిరేక వారోత్సవాలు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మంగళవారం గద్వాల పట్టణ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయ పరిధిలో ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు ఆధ్వర్యంలో మాదక ద్రవ్య వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ బాలచంద్రుడు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకంతో జీవితంలో ఆరోగ్యం,ఆర్థిక పరిస్థితులు తీవ్రంగా దెబ్బతింటుందని, యువత తమ భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హెచ్చరించారు. డ్రగ్స్ కు దూరంగా ఉంచాలన్న సంకల్పంతో సమాజం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పొగకు, ఖైని,గుట్కా వంటి పదార్థాలకు దూరంగా ఉండాలని,మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల భవిష్యత్ లో ముప్పు వాటిల్లుతుందని తెలిపారు.మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతి ఒక్కరూ పోరాడాలని, మాదక ద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటుకు కృషి చేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎంతో గొప్పవాళ్ళను చేయాలనే ఆశతో ఉంటే కొంత మంది యువత డ్రగ్స్‌కు అలవాటుపడి ప్రాణానికి ముప్పు తెచ్చుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది రమేష్,సుధాకర్ శివకుమార్, యుగేందర్,విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

### మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన సదస్సు




**కేటీ దొడ్డి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నందిన్నె ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక ఎస్సై బిజ్జ శ్రీనివాసులు ఆధ్వర్యంలో మదకద్రవ్యాల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ ఎస్సై శ్రీనివాస్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎస్సై బిజ్జ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావిభారత పౌరులని విద్యార్థి దశలోనే పిల్లలను మంచి మార్గంలో నడిపించాలని మన చుట్టూ జరుగుతున్నటువంటి కొన్ని అనైతిక కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి యువత డ్రగ్స్ గంజాయి లాంటి మాదకద్రవ్యాలకు అలవాటు పడకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. మద్యం మత్తులో ఏమి చేస్తున్నామో అర్థం కాని పరిస్థితిలో ఉంటారని ఈ అలవాటున్న వ్యక్తి అనేక రోగాలకు బారిన పడతారని కాబట్టి యువకులు విద్యార్థులు ఇలాంటి చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా ఎల్లప్పుడూ మంచి మార్గంలోనే నడవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని వీక్షిస్తున్న రైతులు



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనపురం మండల కేంద్రంలో అజ్జకొల్ గ్రామం లో రైతు వేదికలలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన రైతు భరోసా విజయోత్సవాలను రైతుల ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమాన్ని రైతు వేదికలలో రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది అధికారులతో వీక్షించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గాయత్రి, వ్యవసాయ విస్తరణాధికారులు రజిని, అనిత, సింధూజ, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు భరోసా సంబరాలు



**కోయిలకొండ మేజర్ న్యూస్:** తెలంగాణ ముఖ్యమంత్రి పిలుపుమేరకు మండలంలో ఉన్న కాంగ్రెస్ నాయకులు రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా తెలంగాణ ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే పర్ణిక రెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ,రైతులు ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. టపాకాయలు కాలుస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రవి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై విద్యాసాగర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యపాల్ రెడ్డి, మాజీ సింగిల్ విండో చైర్మన్ నరసింహారెడ్డి, సం గ నొనిపల్లి యాదయ్య ,రవి నాయక్ ,శేఖర్ ,మోహన్ రెడ్డి, సంపత్ కుమార్, విక్రమ్ తేజ్ గౌడ్ ,మనోజ్ కుమార్, రామస్వామి, రవి యాదవ్ , వై రాజు గౌడ్, రఘునాథ్, సందీప్, మదుగు వెంకటయ్య, కమ్మరి నరేష్, గార్లపాడు మల్లికార్జున గౌడ్, ఆ చార్య పూర్ బుద్ధ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా సంబరాలు



**గండీడ్ మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వానకాలం పంటకు పెట్టుబడి సహాయంగా రైతు భరోసా నిధులను 9000 రూపాయలను రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేసిన సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులతో కలిసి రైతు భరోసా సంబరాలను గండీడ్ మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిరంతరంగ కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ లక్ష్మీనారాయణ,గండీడ్ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, తిరుపతయ్య,కృష్ణయ్య, ప్రశాంత్ రెడ్డి,దుర్గా నాయక్, బసయ్య,మొగులయ్య తదితరులు పాల్గొన్నారు.

### సంబరాలు చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు



**మక్తల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రివర్యులు వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు వానాకాలం సాగు పంటకు రైతు భరోసా నిధులు రైతులకు జమ అవుతున్న శుభ సందర్భంగా మక్తల్ రైతుల పక్షాన పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకి, రాష్ట్ర పశుసంవర్ధక శాఖ క్రీడా యువజనుల శాఖ మాత్యులు వాకిటి శ్రీహరికి రాష్ట్ర మంత్రివర్గానికి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాలాభిషేకం బాణాసంచా కాలుస్తూ రైతు సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కాంగ్రెస్ రైతుల సంక్షేమ ప్రభుత్వం




**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండల కేంద్రంలో రేవంత్ రెడ్డి పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ఎకరాకు 12,000 రైతు భరోసా 1.49 కోట్ల ఎకరాలకు నిధుల విడుదల రైతులకు ఉచిత కరెంట్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ?2 లక్షల రుణమాఫీ సబ్సిడీ గ్యాస్ %ం% సన్న బియ్యం ఇలా మరెన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కట్ట అనంత రెడ్డి, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ నరసింహారెడ్డి, మాజీ జెడ్పిటిసి జిల్లా రైస్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు అనంత ప్రతాపరెడ్డి, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్ వెల్టూరి రెణయ్యా, మండల యువజన అధ్యక్షులు మేడమోని భాస్కర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ రాత్లవత్ కృష్ణ, ఉమామహేశ్వర దేవస్థాన డైరెక్టర్ లక్ష్మయ్య, రైతులు రైతు సంఘాలు కాంగ్రెస్ అభిమానులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** రైతు భరోసా సంబరాలలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చౌరస్తాలో,తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా,9రోజుల్లో 9వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులు విడుదల చేసి,1కోటి,49లక్షల,39వేల,111ఎకరాలకు రైతు భరోసా అందించినందుకు, కృతజ్ఞతగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామచంద్రయ్య ఆధ్వర్యంలో,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఏఎంసీ చైర్మన్ హరలింగం, నాయకులు జహీర్ అక్తర్,భూపాల్ రెడ్డి,దారా భాస్కర్,వెంకటేష్ గౌడ్,రమేష్ గౌడ్, ఖాజా, శ్రీహరి, అమరేశ్వర్, కాంగ్రెస్ పార్టీ మండల యువత అధ్యక్షులు నీలకంఠ, శివరాములు,రాజశేఖర్, నర్సింలు, సత్యం, రాము, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అడవి పందులతో సహా వేటగాళ్లు పట్టుకున్న పోలీసులు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** నారాయణపేట పట్టణ పోలీసు లు సోమవారం రాత్రి జలాల్పూర్ చెక్ పోస్ట్ వద్ద కర్ణాటక కు చెందిన బొలెరో వాహనాన్ని ఆపి చెక్ చేయగా అందులో నాలుగు అడవి పందులను చూసి పట్టుకోవడం జరిగింది ఈపందులను దేవ దుర్గా తాలూకా భూమన కొండకు చెందిన 11 మంది వేట కుక్కలసహాయంతో యానగుంది, దామరగిద్ద పరిసర ప్రాంతాల్లో వేటాడి వాటిని దేవాదులకు తరలిస్తుండగా సిఐ శివశంకర్ ఆధ్వర్యంలో ఎస్సై వెంకటేశ్వర్లు సిబ్బంది పట్టుకోవడం జరిగింది అప్పటికే అవి వేట కుక్కలు కరవడం వల్ల నాలుగు అడవి పందులు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు బొలెరో తో పాటు అడవి పందులను స్వాధీనం చేసుకొని వాటిని వేటాడి తీసుకెళ్తున్న బొలెరో డ్రైవర్ అప్పన్నతో పాటు ఎల్లప్ప అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు మిగతా వ్యక్తులు పోలీసులను చూసి వేట కుక్కలతో సహా పారిపోయినారు ఇట్టి విషయంలో దేవ దుర్గా తాలూకా భూమన కొండకు చెందిన 12 మంది పైన కేసు నమోదు చేసి బొలెరో వాహనాన్ని స్వాధీనం చేసుకొని అట్టిపందులను వెటర్నరీ డాక్టర్ ద్వారా పోస్టుమార్టం నిర్వహించడం జరిగింది అని నారాయణపేట టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్సై ఎస్ఎం. నవీద్



**కృష్ణ మేజర్ న్యూస్ :** విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్సై ఎస్ఎం. నవీద్ అన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని గుడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సై ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాల్లో భాగంగా గంజాయి, డ్రగ్స్, మాదక ద్రవ్యాల నిర్మూలన పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థి దశ మీ జీవితానికి అత్యంత కీలకమైన పునాది అని అలాంటి సమయంలో తెలియని ఆకర్షణలకు లోనై డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల బారిన పడితే మీ ఉజ్వల భవిష్యత్తు అంధకారమవుతుందన్నారు. పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి ఎస్సై మొక్కలు నాటి నీరు పోసి పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు గణేష్ సింగ్, ఏఎస్ఐ సురేందర్ బాబు,హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పంచాయతీ కార్యదర్శి రఘు స్వామి,ఉపాధ్యాయ బృందం,పోలీస్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యం మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్



**కల్వకుర్తి మేజర్న్యూస్:** రైతు కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రభుత్వ లక్ష్యమని మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ అన్నారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో రైతులతో కలిసి రైతు సంబరాలు ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు, రైతన్నల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు, రైతులు అన్ని విధాలుగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వ నిరంతరం కృషి చేస్తుందన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీకాంత్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, మిరియాల శ్రీనివాస్ రెడ్డి, ఎజాస్, గోరేటి శ్రీను, పుస్తకాల రాహుల్, పాండురంగ రెడ్డి, రమ కాంత్ రెడ్డి, గోపాల్, జమ్మల శ్రీకాంత్, చిత్తారి శ్రీను, సైదులు యాదవ్, ఆరిఫ్, రామకృష్ణ, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, బండి సుదర్శన్, తదితరులు ఉన్నారు.

## 27న చలో ఇందిరాపార్క్ ధర్నాను జయప్రదం చేయండి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్న్యూస్:** విద్యారంగం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వీడాలని ప్రభుత్వ విద్యారంగాన్ని పటిష్టం చేయాలని ప్రైవేట్ కార్పొరేటీ కరణ విధానాలను వీడాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2014లో తన బడ్జెట్లో ఆరు శాతం నిధులను కేటాయించి 2025 నాటికి 2.6% నిధులతో సరిపెట్టిందని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీకి విరుద్ధంగా కేవలం గత ప్రభుత్వం కంటే 0.6% ని పెంచి 7.6% నిధుల తో విద్యారంగాన్ని గాలికొదిలేసిందన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 27న హైదరాబాదులోని ఇందిరాపార్క్ దగ్గర జరిగే ధర్నాలు విద్యా పరిరక్షణ కమిటీ భాగస్వామ్య సంఘాల బాధ్యులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి పి టి ఎఫ్ నాయకులు రామకృష్ణ ,వెంకటప్ప , బాలరాజ్, పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎస్.సాయికుమార్, బోయినపల్లి రాము, కృష్ణ ,మారుతి , వసుంధర ,అనిత పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులు జమ : కాంగ్రెస్ సీనియర్ నాయకులు వై. శ్రీనివాస రెడ్డి



**మల్దకల్ మేజర్ న్యూస్:** రేవంత్ రెడ్డి సర్కార్ రాష్ట్రంలో రైతులకు పెట్టుబడి సాయం కింద అందించే రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలో జమ చేసిందని బిజ్వారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వై శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులను రైతుల ఖాతాలలో ఎకరానికి 6000 చొప్పున జమ చేయడం జరిగిందన్నారు. సాగు చేసే ప్రతి ఎకరానికి రైతు భరోసా విడుదల చేశారన్నారు. వర్షాకాలం రైతు భరోసా నిధులు రైతు ఖాతాలలో జమ కావడం వల్ల రైతుల కళ్ళలో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత : మాజీ జెడ్పీ చైర్పర్సన్ సరిత తిరుపతయ్య



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** గట్టు మండల పరిధిలోని ఆరగిద్ద గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హన్మన్న భార్య ఖాజమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సిఎం సహాయ నిధి కింద 5 లక్షల రూపాయలు మంజూరు కాగా అట్టి చెక్కును జెడ్పి మాజీ చైర్ పర్సన్ కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత తిరుపతయ్య హైదరాబాదులోని వారి స్వగృహంలో అందజేశారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వం లక్ష్యం

### - కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు రవికుమార్ నాయక్



**చారకొండ: మేజర్ న్యూస్ :** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు రవికుమార్ నాయక్ అన్నారు. మం డల పరిధిలోని నూకలచింతవాడిక తండాలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఎంపీవో వెంకటేష్ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరైన ప్రొసిడింగ్ లను ఆందజేసి ఇంటి నిర్మాణాలకు భూమిపూజ చేశారు. ఈసందర్భంగా రవికుమార్ నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు. అండగా నిలిచాందని అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, హసింగ్ ఏఈ సురేష్, కాంగ్రెస్ నాయకులు రాజు, కమలాకర్, ధంజ్యనాయక్, ధగ్నునాయక్, గణేష్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు



**అడ్డాకుల, మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండల కేంద్రంలోని బస్టాండ్ దగ్గర మంగళవారం రైతుబంధు నిధులు విడుదల చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డిల చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏదైతే హామీలు ఇచ్చారో ఆ హామీలన్నీ తూచా తప్పకుండా అమలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి మరియు రాష్ట్ర మంత్రులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు అన్నారు. అదేవిధంగా రైతు భరోసా నిధులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేసి రైతన్నల మన్ననలను పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి, తొమ్మిది రోజుల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో రైతు భరోసా డబ్బులు 9 వేల కోట్ల రూపాయలు రైతు ఖాతాలో రైతు భరోసా నగదును జమ చేసిందని, ఇప్పటివరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు. కార్యక్రమం లో అడ్డాకుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి, జిల్లా కాంగ్రెస్ నాయకుడు విజయ్ మోహన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు సింగిల్ విండో డైరెక్టర్ లు మండల నాయకులు మండలంలోని అన్ని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైతులు పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కలను నెరవేరుస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### - 11 వ 15వ వార్డులలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ చేసిన కొత్తకోట కాంగ్రెస్ నాయకులు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలో భాగంగా ఇందిరమ్మ ఇండ్లనుకొత్తకో మున్సిపాలిటీ కేంద్రంలో 11వ 15వవార్డులలో మున్సిపల్ కమిషనర్ తో పాటు వార్డ్ ఆఫీసర్లు ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గు పోసి భూమి పూజచేశారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు మాట్లాడుతూ పేదవాడి సొంతింటి కల నెరవేరుస్తున్న తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మున్సిపల్ కమిషనర్ తో పాటు వార్డ్ ఆఫీసర్, మున్సిపల్ సిబ్బంది తోపాటు మండల ఉపాధ్యక్షులు సలీమ్ ఖాన్, టౌన్ ఉపాధ్యక్షులు తయ్యబ్, సిటీ టైలర్ గఫర్, సీనియర్ నాయకులు ముజీబ్, మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ కొత్వాల్ చోటు, టౌన్ యువ నాయకులు ఖలీల్ మెకానిక్ ఆసిఫ్ పాల్గొన్నారు.

## కొత్తకోట చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్ :** గతంలో ఎన్నడూ లేని విధంగా రైతుల ఖాతాల్లో 9రోజుల్లో రూ.9 కోట్ల నిధులు జమ చేసినందుకు, కొత్తకోట చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆద్వర్యంలో బాణాసంచాలను కాల్చి, ఘనంగా సంబురాలు చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూఎకరానికి రూ.6 వేల చొప్పున నిధులు జమ చేయడం తెలంగాణ రాష్ట్ర చరిత్రలోనే ఇది మొదటిసారని అన్నారురాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినప్పటికీ, రైతు సంక్షేమంలో రాజీ పడకుండా వానాకాలం రైతుభరోసా పథకాన్ని పూర్తి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి , రైతుల కోసం నిరంతరం శ్రమించే దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి కి రైతుల తరపున, ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా వ్యవసాయ కూలీలుగా ఉంటూ రైతుల పక్షాన నిలుస్తున్న పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింది రూ.12 వేలు చొప్పున ప్రజా ప్రభుత్వం చెల్లిస్తుందని, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కో రూపాయి పోగు చేసి రైతులు, రాష్ట్ర ప్రజలకు ఇబ్బంది లేకుండా సీఎం రేవంత్ రెడ్డి అండగా నిలుస్తున్నారని,కాంగ్రెస్ కు,రైతుకు విడదీయరాని అనుబంధం ఉందని కొనియాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## వానకాలం పంట రైతులందరికీ రైతు భరోసా పెట్టుబడి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్:**వానకాలం పంట పెట్టుబడును రైతులందరికీ రైతు భరోసా తమ ఖాతాలో జమ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మంగళవారం మండల పరిధిలో రైతు వేదికలో రైతు సమక్షంలో రైతు భరోసా విడుదల చేసిన సందర్భంగా, సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిచిత్రపటానికి పాలాభిషేకం చేశారు.రైతన్నలు హర్షం వ్యక్తం చేశారు.అధ్యక్షుడు కేఎం నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రైతన్నఖాతాలో రైతు భరోసా జమకావడంతో చాలా సంతోషకరమన్నారు రైతన్నలకు అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నరేందర్. ఏఈఓ హారతి. గిరిధర్ రెడ్డి. అనంతయ్య గుప్తా. లక్ష్మీకాంత్ రెడ్డి. మధు. రైతుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జిల్లాలో ఉత్సాహంగా రైతు విజయోత్సవ సంబరం

### - గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** 70 లక్షల రైతు కుటుంబాల్లో సంతోషం చూస్తున్నాం, సాగులో ఉన్న ప్రతి ఎకరాకి రైతు భరోసా చెల్లిస్తున్నాము, ఇంత తక్కువ రోజుల్లో పూర్తి కావడం రాష్ట్ర చరిత్రలో ఇదే ప్రథమం , తెలంగాణ వ్యాప్తంగా హర్షాతిరేకం వ్యక్తం చేస్తున్న రైతులు ,రాష్ట్రంలో పండగల వ్యవసాయం కొనసాగుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.రైతుల ప్రయోజనాలే మా ప్రభుత్వ ప్రథమ లక్ష్యమని ముఖ్యమంత్రి అన్నారు. రానున్న పదేండ్లలో తెలంగాణలో వ్యవసాయం పండుగలగా మారనుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. దేశంలోనే అత్యధికంగా వరి ధాన్యం పండిస్తున్న తెలంగాణ రాష్ట్రం అని, ఇచ్చిన మాట ప్రకారం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయలను రైతు ఖాతాల్లో జమ చేసిన సందర్భంగా మంగళవారం హైదరాబాద్ రాష్ట్ర సచివాలయం స్వర్గీయ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నుండి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మల్లు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎక్సైజ్, పర్యాటక సంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు, వివిధ శాఖల మంత్రులు తో కలిసి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రైతులతో ముఖాముఖి సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రైతును రాజుగా చేయడమే కాదు, వ్యవసాయాన్ని పండగ చేసేందుకు ఉక్కు సంకల్పాన్ని తీసుకున్నామని తెలిపారు.ప్రభుత్వం ఎన్ని ఇబ్బందుల్లో ఉన్నా సరే రైతులు ఇబ్బందులు పడకూడదని రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఉత్సాహంగా రైతు విజయోత్సవ సంబరం, గద్వాల జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ. జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా రైతు విజయోత్సవ కార్యక్రమం. జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే పూర్తి స్థాయిలో బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు ఆసక్తిగా పాల్గొన్నారు. గద్వాల నియోజకవర్గ పరిధిలోని గద్వాల మండలం పూడూర్ వ్యవసాయ క్లస్టర్ రైతు వేదికలో రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి పాల్గొన్న జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రైతులతో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి రైతులకు వ్యవసాయ పనుల కోసం రైతు భరోసా సాయంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చూస్తుందని అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లాలో 9 రోజుల్లోనే 1,65,336 మంది రైతుల ఖాతాల్లోకి 244.65 కోట్ల రూపాయలను పెట్టుబడి సహాయం రైతుల ఖాతాలకు నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఎరువులు విత్తనాల సరఫరా తోపాటు పంటల దిగుబడికి రైతు భరోసా నిధులను విడుదల చేయడంతో పాటు జిల్లాలో ఉన్న రైతుల రుణాలను మాఫీ చేసిందని, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుల ప్రయోజనాలపై దృష్టి సారిస్తున్నట్లు అదనప కలెక్టర్ లక్ష్మీనారాయణ ఈ సందర్భంగా తెలిపారు. రైతుల విజయోత్సవ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరిగిందని, రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే తమ ఖాతాల్లో జమ చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ప్రసంగాన్ని రైతులు ఆసక్తిగా ఆలకించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులతో పాటు, మండల స్థాయి అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకలి తీర్చే అన్నదాతలకు..ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన

### - రైతు భరోసా సంబరాలలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసిన గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వైఎస్ఆర్ చౌక్ నందు రైతు భరోసా సంబరాలలో భాగంగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత ఆదేశానుసారం గద్వాల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ మంత్రివర్యులు,ఇంచార్జీ సరిత చిత్రపటాన్నికి క్షీరాభిషేకం చేసి రైతుల పక్షణ ప్రజా ప్రభుత్వాన్నికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆకలి తీర్చే అన్నదాతలకు. ఆర్థిక ధైర్యం ఇచ్చే ప్రజాపాలన. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ప్రభుత్వం కేవలం 9 రోజుల్లోనే 9,000 కోట్లు రైతు భరోసా డబ్బులు రైతులకు అందజేసిన ఏకైక ప్రభుత్వం మన రేవంతన్న ప్రభుత్వం గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారధ్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాబినెట్ మంత్రులతో కలిసి రైతాంగానికి భరోసా ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి,డిటిడిసి నర్సింహులు, భాస్కర్ యాదవ్, పాతపాలెం ఆనంద్ గౌడ్, కౌసర్ బేగ్, పటేల్ శ్రీనివాసులు, కరాటే సత్యం, కుమ్మరి నారాయణ, ఆంజనేయులు, కృష్ణయ్య గౌడ్,శ్రీనివాస్ రెడ్డి, రంగస్వామి,మోహిన్,అయ్యప్ప,మద్దిలేట్టి,ఆంజనేయులు,భాస్కర్,లక్ష్మణ తదితరులు పాల్గొన్నారు.




# వర్షాలు కురవాలని ప్రత్యేక పూజలు

**కృష్ణ మేజర్ న్యూస్ :** వానకాలం ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా ఇప్పటి వరకు వర్షాలు కురవకపోవడంతో మండల వ్యాప్తంగా సాగు చేసిన పంటలు ఎండు ముఖం పట్టాయి. మంగళవారం మండలంలోని ఖాన్ దోడ్డి గ్రామ ప్రజలు వర్షాలు సమృద్ధిగా కురవాలని మాగనూర్ లో వెలసిన శ్రీ శ్రీ నలగట్టు మారెమ్మ అమ్మవారికి భక్తి శ్రద్ధలతో అంబలి బోనాన్ని ఊరేగింపుగా బ్యాండ్ మేళలో మధ్యన అమ్మవారికి నైవేద్యంగా సమర్పించి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడి పంటలు సమృద్ధిగా పండాలని గ్రామ ప్రజలు అమ్మవారిని ఆరాధించారు. ఈ సీజన్లో అన్నదాతలకు మంచి దిగుబడులు రావాలని గ్రామస్తులు ఆకాంక్షించి మొక్కులు చెల్లించి అమ్మవారిని దర్శించుకున్నారు.



## 15 రోజుల్లో 244 కోట్లు రైతుల ఖాతాల్లోకి

### - 1.64 లక్షల మంది రైతులకు లబ్ధి

### - జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలోని చిన్న, సన్నకారు రైతులకు పెద్దపీట వేస్తూ,రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక రైతు భరోసా పథకం గ్రామీణ వ్యవసాయ రంగాన్ని బలపరిచే దిశగా కొనసాగు ఉందని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వానాకాలం సాగు ప్రారంభానికి ముందే పెట్టుబడి నిధులను ప్రభుత్వం విడుదల చేస్తూ, జిల్లాలో భూమి కలిగిన 1,64,436 మంది రైతుల ఖాతాల్లో ?244,33,53,209 నిధులు జమ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 1,83,830 మంది రైతులు ఉండగా,198 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయని వివరించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతుల బ్యాంకు వివరాలను రైతు భరోసా పోర్టల్‌లో నమోదు చేయడంతో, నిధుల విడుదల సజావుగా జరిగిందని చెప్పారు.మిగతా అర్హులైన రైతులకు కూడా త్వరలోనే వారి భూస్థితిని బట్టి నిధులు జమ చేయనున్నట్లు తెలిపారు. పంటల సాగు ప్రారం భానికి ముందే నిధులు విడుదల చేయడం వల్ల రైతులు పెట్టుబడి ఒత్తిడిలో నుంచి బయటపడుతున్నారని, ఇది పంటల ఉత్పాదకత పెంపుకు దోహదం చేస్తుందని పేర్కొన్నారు. రైతు భరోసా నిధులు ముందస్తుగా లభించడంపై రైతులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తుండటం గర్వకారణమని కలెక్టర్ అన్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని,ఈ తరహా పథకాలు రైతుల జీవితాల్లో భరోసా నింపుతున్నాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

## నిరుద్యోగ యువతకు జాబ్ మేళా

### - జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

### - జిల్లా ఉపాధి కల్పనాధికారి డాక్టర్.ప్రియాంక

**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** జిల్లాలోని నిరుద్యోగ యువతకు గద్వాల, అయిజ, కర్నూల్, మహబూబ్ నగర్, శంషాబాద్, హైదరాబాద్ లోని వివిధ కంపెనీలలో శిక్షణ మరియు ఉపాధి కల్పించుటకు, జిల్లా ఉపాధి కల్పనశాఖ ఆధ్వర్యంలో ఈనెల 26న ఉదయం 11గంటలకు జిల్లా ఉపాధి కల్పనశాఖ కార్యాలయం ఐడీఓసీ కాంప్లెక్స్ ఎఫ్30/1, గద్వాల నందు జాబ్ మేళా నిర్వహించబడునని జిల్లా ఉపాధి కల్పన అధికారి ప్రియాంక తెలిపారు. ఇట్టి జాబ్ మేళాలో పాల్గొనే నిరుద్యోగులు 18 నుండి 35 సంవత్సరాల వయస్సు ఉండి,విద్యార్హత ఎస్.ఎస్.సీ మరియు ఇంటర్ ఏదైనా డిగ్రీ కలిగి ఉండాలని తెలిపారు. ఈ జాబ్ మేళా యందు నిర్మాణ్ ఆర్గనైజేషన్ లో బ్లింకిట్,అమెజాన్, లైఫ్ సర్కిల్ హెల్త్ కేర్, గ్రాబిట్ బిజినెస్, ఒలెక్ట్ర గ్రీన్ టెక్,పుస్కల్ అగ్రోటెక్,ఎస్బీఐ, పీఎం.కేకే. కంపెనీలు తమకు అవసరమైన ఉద్యోగులను ఎంపిక చేసుకోనున్నారని ఎంపికైన అభ్యర్థులకు కంపెనీలో ఉద్యోగ అవకాశాలు కల్పించబడునని తెలిపారు. కావున ఇట్టి అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి డా.ప్రియాంక కోరారు.

## పట్టపగలు వెలుగుతున్న వీధి లైట్లు



**మల్దకల్ మేజర్ న్యూస్:** భవిష్యత్తు తరాల కోసం విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ అధికారుల తీరు అందుకు విరుద్ధంగా ఉందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అందుకు ఉదాహరణనే జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి గ్రామంలో గత కొన్ని రోజులుగా పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు జడ్పీ హైస్కూల్ నుంచి బస్టాండ్ వరకు లైట్లు కొద్దిరోజులుగా ఉదయం పూట కూడా వెలుగుతున్న అధికారులు పట్టించుకోకపోవటం అధికారుల నిర్లక్ష్యానికి ప్రతీకా, నిత్యం ఏదో ఒక కాలనీలో లైట్లు వెలుగుతున్నాయని ఆరోపణలు వినిపిస్తున్న, ఈ విషయం విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకుపోయినప్పటికీ అధికారులు పట్టించుకోకపోగా, వారి పర్యవేక్షణ లేకపోవడం వల్ల సిబ్బంది కూడా సరిగా పట్టించుకోవటం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. వీధిదీపాలు పగలు కూడా వెలుగుతుండటంతో ప్రజాధనం వృధా అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకొని, విద్యుత్ ను పొదుపు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రెవెన్యూ సదస్సులలో జిల్లా వ్యాప్తంగా 8059 దరఖాస్తులు వచ్చాయి

### - క్షయ వ్యాధిని పారద్రోలెందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం

### - ఈ సంవత్సరం వనమహోత్సవం సందర్భంగా 21 లక్షల మొక్కలు నాటాలి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** భూ భారతి చట్టం అమలులో భాగంగ వనపర్తి జిల్లాలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యాప్తంగా 8059 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని వాటిలో ఇప్పటికే ఆరు వేలకు పైగా దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వన మహోత్సవం, ఇందిరమ్మ ఇళ్లు, ఎరువుల నిల్వలు, ఆయిల్ పామ్ సాగు, భూ భారతి, సీజనల్ వ్యాధుల నిర్మూలన పై సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న కలెక్టర్ వివరిస్తూ రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్ లో నమోదు చేయడమే కాకుండా నోటీస్ లు జారీ చేసి దరఖాస్తులు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అదే విధంగా జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రజలను గుర్తించి వారికి తేమడ పరీక్షలు నిర్వహించడం, మొబైల్ ఎక్సరే మిషన్‌కొని ఎక్సరేలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు గుర్తించిన 567 మంది క్షయ వ్యాధి గ్రస్తులకు క్రమం తప్పకుండా వైద్యం, మందులు ఇవ్వడమే కాకుండా వారికి అంత్యోదయ కార్డులు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్.బి.ఎస్. కె ద్వారా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, వర్కర్లకు వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. టి.పి.టి పరీక్షలు సైతం చేయిస్తున్నట్లు తెలియజేశారు.వన మహోత్సవంలో భాగంగా ఈ సంవత్సరము వనపర్తి జిల్లాలో 21 లక్షల మొక్కలు నాటేందుకు లక్ష్యంగా పెట్టుకోవడం జరిగిందని, అందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. సైట్ గుర్తింపు, గుంతలు తవ్వించే కార్యక్రమం నడుస్తున్నట్లు తెలియజేశారు. జిల్లాలో ఆయిల్ పామ్ సాగు పెంచేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలను జిల్లాలలో విజయవంతం చేసేందుకు జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని, తరచుగా అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ కార్యక్రమాలు విజయవంతం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ జి వెంకటేశ్వర్లు అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జ్ యాదయ్య ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి గోవిందా నాయక్, ఉమాదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### - సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** గ్రామపంచాయతీ కార్మికులకు మల్టీపర్పస్ విధానం వల్ల నష్టం కలుగుతుందని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి జనాభా ప్రాతిపదికన కాకుండా అవసరం రీత్యా కార్మికులని రిక్రూట్ చేసుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు బి. ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములుకు జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెలో కార్మికులందరూ పాల్గొంటారని సమ్మెనోటీసు అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ కనీస వేతనం అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఆన్నారు. కార్మికులకు రెండు నెలల నుండి ఆరు నెలల వరకు మండలంలో జీతాలు పెండింగ్ ఉన్నాయని కనీస అవసరాలకు కూడా కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. శ్రమను గుర్తించి ప్రభుత్వం వెంటనే జీతాలు విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో యూనియన్ మండలకార్యదర్శి శంకర్, ఉపాధ్యక్షుడు మల్లేష్, ఉపాధ్యక్షురాలు బాలమైసమ్మ, శ్రీను,లక్ష్మమ్మ, బాల్నాగయ్య, భారతమ్మ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌కు దరఖాస్తులు ఆహ్వానం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్ హాకీంపేట అదిలాబాద్ కరీంనగర్లలో నాలుగవ తరగతిలో ప్రవేశం కోసం ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ద్వారా నమోదు చేసుకొని మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థులు మరియు నేరుగా ఈనెల 26న జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడాల అధికారి శెట్టి వెంకటేష్ మంగళవారము ఒక ప్రకటనలో తెలిపారు జిల్లాస్థాయిలో హాజరైన విద్యార్థులకు 9 మోటార్ క్వాలిటీ టెస్టులు నిర్వహించి ఇందులో ప్రతిభ కనబరిచిన పదిమంది బాలురు పదిమంది బాలికలను ఎంపిక చేసి రాష్ట్ర స్థాయిలో జరిగే ఎంపికకు పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు స్టడీ సర్టిఫికెట్ జనన ధ్రువీకరణ పత్రం ప్రస్తుత పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఐదు మూడవ తరగతి ప్రోగ్రెస్ కార్డ్ ఆధార్ కార్డు కుల ధ్రువీకరణ పత్రము వెంట తెచ్చుకోవాలని ఆయన తెలిపారు. ఎంపికకు వచ్చే విద్యార్థులు ఉదయము 8 గంటలకు గ్రౌండ్లో రిపోర్టు చేయలన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
గద్వాల జిల్లా :
గద్వాల రూరల్, అయిజ, రూరల్,
ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, ఇటిక్యాల,
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు.
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757
6305740350